కాలయముడు

సుంకరి రాంప్రసాద్

గోధూళి వేళ.

యాక్ పశువుల (జడల బర్రెలు) గిట్టలనుండి లేస్తున్న ఎర్రని ధూళితో కప్పివేయబడ్డ పచ్చని దేవదారు వృక్షాలు.... హోలీలో బుక్కారంగును పులుముకున్న పడుచుల్లా వున్నాయి.

సాయంత్రపు నీరెండలో జడల బర్రెల దేహాలమీద మెత్తని సిల్కు జుత్తు నిగనిగా మెరుస్తూంది.

ఆల మందలను అదలిస్తూ, కొందరు గిరిజన యువకులు ఆ మందల వెనుక నెమ్మదిగా నడుస్తున్నారు.

దూరంగా యెవరో వాసెకోల వాయిస్తున్న ధ్వని. ఆ పిల్లనగ్రోవి పల్లవికి తాళం వేస్తున్నట్లుగా పశువుల మెడలలోని చిరుగంటలు గణగణమంటున్నాయి. కాని, ఆ యువకులలో మాత్రం ఉత్సాహం మచ్చుకైనా కనిపించటంలేదు.

అది తవాంగ్ జిల్లాలోని సురుదోరోంగ్ లోయ

ప్రాంతం. అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రంలో ఇండో-చైనా సరిహద్దులోని జిల్లా తిరాంగ్.

ఇన్నాళ్ళూ యెంతో ప్రశాంతంగా, నాగరిక ప్రపంచానికి దూరంగా, ప్రకృతి మాత ఒడిలో పసి పాపల్లా బ్రతుకుతున్నారు అక్కడి గిరిజనులు.

కాని, కొన్ని రోజుల క్రితం ఆ లోయలోనికి కొందరు విచిత్ర వ్యక్తులు రావటంతో ఆ గిరిజనుల బ్రతుకులు దుర్భరమయ్యాయి.

పొట్టిగా, ఎర్రగా, చప్పిడి ముక్కులతో నున్న ఆ నాగరికవాసులు అమాయకులైన ఆ గిరిజనులపై అజమాయిషీ చెలాయించడం ప్రారంభించారు.

ఆ లోయలో వారు గుడారాలు వేసుకున్నారు.

"ఆ భూమి తమదనీ, ఆ ప్రదేశంలో పశువులను మేపుతున్నందుకు ఆ గిరిజనులు పన్నులు చెల్లించాలని" ఆజ్ఞను జారీ చేసాడు ఆ విచిత్ర వ్యక్తుల నాయకుడు.

నేలా, నింగీ, గాలీ, నీరూ అందరి సొత్తని నమ్మే అమాయక జీవులు వారు. కొన్ని వందల, వేల సంవత్సరాలుగా హాయిగా, స్వేచ్ఛగా బ్రతుకుతున్న వన్యజీవులు వారు.

'తాము పుట్టిన భూమిలో, తాము పెరిగిన అడవిలో తమ పశువులను మేపుకోవడానికి, ఎవరో ముక్కూ, మొహమూ తెలియని ఈ పరాయి మనుషుల అంక్షలు యేమిటో' అర్థం కాలేదు వారికి.

పన్నులు కట్టడానికి నిరాకరించారు వారు. నాగరిక వాసులు వారిపై దాడి చేశారు. గిరిజనులు ఎదిరించారు.

పోరు ప్రారంభమయింది.

ఈటెలూ, బరిసెలూ, విల్లంబులూ ధరించిన ఆ గిరి

జనులు ఆ నాగరికుల మర తుపాకుల ముందు నిలువలేక పోయారు వాళ్ళు లొంగిపోక తప్పింది కాదు.

అలా ఆ పన్నులను కట్టడంతో ప్రారంభమయింది వారి బానిస బ్రతుకు.

ఆ గిరిజనులను కొట్టి, హింసించీ, బలవంతంగా పని చేయించేవారు ఆ నాగరికులు.

అడవిలో కొంత మేర చెట్లూ చేమా కొట్టివేయబడి విశాలమైన మైదానంలా చేయబడింది.

ఒకరోజు ఆకాశంలో నుండి చక్కర్లు కొట్టుకుంటూ వచ్చి ఆ మైదానంలోనికి దిగిందొక పెద్ద మర పక్షి. దాని వంక, అందులోనుండి దిగుతున్న మనుషుల వంక ఆశ్చర్యంగా చూశారు వారు.

అది హెలీకాప్టర్ అని. దానిమీద మనుషులు గాలిలో ప్రయాణం చేస్తారనీ తెలియదు వారికి.

వారి ఉద్దేశంలో ఆకాశంలోనుండి దిగినవారు దేవతలయినా అయి వుండాలి, లేదా మాంత్రికులయినా అయి వుండాలి.

దేవతలయితే మనుషులను రక్షిస్తారు గాని, యిలా మనుషుల ప్రాణాలు తీయరు గాబట్టి వారు మాంత్రికులనే నమ్మకం వారిలో గట్టిగా యేర్పడిపోయింది.

అటవికులు ముఖ్యంగా నమ్మేదీ, భయపడేదీ మంత్రాలనూ, తంత్రాలనే! ఆ మరపక్షిని చూసిన క్షణంనుండీ ఆ నాగరికులంటే వారికి మరింత భయం ఏర్పడింది.

ఆ రోజు రాత్రి హెలీకాప్టర్ లోనుండి దిగిన ఆఫీసర్ గౌరవార్థం విందు యేర్పాటు చేయబడింది.

గుడారాల ముందు కాంప్ ఫైరు ను వెలిగించారు. నెగడు చుట్టూ కాంప్ ఛైర్లు వేయబడ్డాయి.

దోరగా వేయించిన లేడి మాంసం పింగాణీ ప్లేట్లలో వడ్డించబడింది. వెదురు బియ్యం, అన్నం, పాముల పులుసూ, మసాలలో తాళించబడ్డ రెక్కల పురుగులూ - అంతా లొట్టలువేసుకొని తింటున్నారు. ఓ ప్రక్క రమ్ సీసాలు ఖాళీ అవుతున్నాయి.

సన్నగా కురుస్తున్న మంచులో. గొంతులో దిగిన రమ్ గుండెలను వేడెక్కించింది. నరాలను పురెక్కించింది.

"మదిర, మాంసం అయాయి. యిక మగువ?" అన్నాడు 'మ' కారాలమీద మమకారం వున్న ఆ ఆఫీసరు.

వెంటనే కొందరు తుపాకులు తీసుకొని గూడెంకు బయలుదేరారు. ముగ్గురు గిరిజన యువతులను బలవంతంగా యెత్తుకవచ్చారు.

ఒక యువతి అదమరచి భర్త గుండెలపై తలవాల్చి నిద్రిస్తూంది. ఆకలని నిద్రలేచిన బాబుకు పాలిస్తూంది ఒక యువతి. తల్లి ప్రక్కలో కమ్మని కలలు కంటూ నిద్రపోతూంది ఒక కన్నెపిల్ల.

తమ కళ్ళముందే తమ జాతి స్త్రీలను రాక్షసంగా యెత్తుకపోతుంటే నిస్సహాయంగా కన్నీరు కారుస్తూ నిలుచుండిపోయారు ఆ గూడెం మనుష్యులు.

మాంత్రికులను ఎదిరిస్తే ఆ గూడెంనే భస్మీపటలం చేస్తారన్న భయం వారిని నిర్వీర్యులను చేసింది.

వివస్త్రలు చేయబడ్డ ఆ యువతులు కాంప్ ఫైర్ వెలుగులో తమ నగ్నత్వాన్ని దాచుకోలేక, కామపిశాచాల్లా తమను ఆక్రమించుకోబోతూన్న వారిని అడ్డుకోలేక నిస్సహాయంగా రోదించసాగారు.

ప్రాణం కన్నా మానం మిన్న అని భావించే ఆ పల్లె

పతతులు, చీకటి తెరలు తొలగకముందే సుమద్రోగాంగ్ లోయలోకి దూకి ఆత్మహత్య చేసుకున్నారు.

అంత అమానుషంగా ఆ గిరిజనుల మాన, ప్రాణాలను దోచుకుంటున్న నాగరికులు.... ఎవరో కాదు.

చైనా దేశపు సైనికులు!

2

న్యూ ఢిల్లీ ....

సౌత్ ఎవెన్యూలోని సి.బి.ఐ. ఆఫీసులో రివాల్వింగ్ ఛైయిర్ లో కూర్చుని వున్నాడు సి బి.ఐ చీఫ్ కరుణాకర్.

అతడి చేతిలోని పైపు పొగలు క్రక్కుతూంది.

అతడి ఎదురుగా సి.బి.ఐ. ఆఫీసర్ రాంకుమార్ కూర్చుని వున్నాడు. వారిద్దరి మధ్యనున్న టేబిల్ మీద ఒక గ్రీన్ కలర్ ఫైలు తెరిచి వుంది. మరో ప్రక్క ఇండియన్ మ్యాప్ పరిచి వుంది.

ఆ ఫైలువంకా, తన బాస్ వంకా ఉత్సుకతతో చూస్తున్నాడు రాంకుమార్.

ఆరోవిల్లిలోని రాక్స్ రాకెట్ ను ఛేదించి, ఆ ముఠాను ప్రభుత్వానికి అప్పగించేశాక, పదిహేనురోజులు సెలవు తీసుకొని ఊటీకి బయలుదేరాడు అతడు.

హాయిగా ఊటీలో విశ్రాంతి తీసుకుంటున్న అతడికి వెంటనే ఢిల్లీ వచ్చి ఆఫీసుకు రిపోర్టు చేయమని మెసేజ్ వచ్చింది. వెంటనే ఢిల్లీ బయలుదేరి వచ్చేసాడతడు.

'అంత అర్జంటుగా తనను యెందుకు పిలిపించి వుంటారా' అని ఆలోచిస్తున్నాడతడు.

ఒక్కసారి చిన్నగా దగ్గాడు కరుణాకర్. అది తన ఎటెన్షన్ కోసమేనని రాంకుమార్ కు తెలుసు.

'చెప్పండి' అన్నట్లు బాస్ వంక చూసాడతడు.

కరుణాకర్ చెప్పడం ప్రారంభించాడు:

"రాంకుమార్ !

ఈ వార్త నీవు పేపర్లలో చదివే వుంటావు. అరుణాచల ప్రదేశ్ లోని సుమ్‌దోరోంగ్ లోయ ప్రాంతంలోనికి చైనా సైనికులు చొచ్చుకొని వచ్చారు.

అక్కడ ఒక హెలీపాడ్ కూడా నిర్మించినట్లు విశ్వసనీయంగా తెలుస్తూంది. ఈ విషయం అప్పుడే పార్లమెంట్ లో చర్చకు కూడా వచ్చింది.

ఆ ప్రాంతం అరుణాచల్ ప్రదేశ్ లోని తవాంగ్ జిల్లా లోనిది. భారత చైనాల యొక్క ఈశాన్య సరిహద్దు ప్రాంతం అది.

అడపా, దడపా చైనా సైనికులు మన సరిహద్దులను అతిక్రమించి లోనికి రావటం, మన సరిహద్దు దళాలు కాల్పులు జరపటం జరుగుతూనే వున్నాయి.

కాని ఈసారి మన భూభాగంలో ఒక హెలీపాడ్ కూడా నిర్మించబడిందంటే అది చాలా ఆందోళనాకరమైన సమస్య. చైనా సైనికులు ఆ పల్లె ప్రజల దగ్గర పన్నులు కూడా వసూలు చేస్తున్నారట.

అంటే....ఆ ప్రాంతం తమదేనని చైనా ప్రపంచానికి నమ్మించడానికి ప్రయత్నిస్తూందన్నమాట.

హిందూ, చీనీ భాయీ, భాయి అంటూనే వెన్నుపోటు పొడిచే నయవంచకులు వారు.

1962 లో కారాకోరం వరకూ సుమారు పదివేల చదరపు మైళ్ళ భూభాగాన్ని ఆక్రమించుకున్నారు. అదేమని అడిగితే కయ్యానికి కాలుదువ్వారు. యుద్ధానికి సిద్ధమయ్యారు.

కాని ఈ రోజు మనం వారికి భయపడనవసరం లేదు.

వారికి ఒక్క సెంటు భూమికూడా ధారాదత్తం చేసే హీనస్థితిలో లేదు మన దేశం!"

"ఇంకేం సర్! వెంటనే మన సైన్యాలను పంపి అక్కడనుండి వారిని తరిమికొడితే సరి!" ఉత్సాహంగా అన్నాడు రాంకుమార్.

అతడి వంక గుర్రుగా చూశాడు కరుణాకర్. ఆమాత్రం ఆలోచన మాకు లేదంటావా అన్న భావం వుంది ఆ చూపులో.

"మామూలు పరిస్థితులలో అయితే మనం అలాగే చేసి వుండేవారం రాంకుమార్!

బట్, దిసీజ్ ఎ క్రిటికల్ పొజిషన్.

సీ దిస్ మ్యాప్!" అంటూ టేబిల్ మీది మ్యాప్‌ను రాంకుమార్ వైపు త్రోశాడు.

రాంకుమార్ ఆ మ్యాపును తీసుకొని పరీక్షగా చూశాడు. అందులో భారత సరిహద్దు రేఖలు ఎర్రని గీతలతో గుర్తింపబడి వున్నాయి. ఆ రేఖలను చూస్తున్న అతడి కళ్ళు ఆశ్చర్యంతో పెద్దవయ్యాయి.

ఆ మ్యాప్‌లో....

అరుణాచల్ ప్రదేశ్‌లోని కొంత భాగం చైనా భూభాగంగా గుర్తింపబడి వుంది. చైనా సైనికులు దురాక్రమణ చేసి హెలీపాడ్ నిర్మించిన తవాంగ్ జిల్లా కూడా చైనా భూభాగంగానే ఆ మ్యాప్‌లో ముద్రించబడింది.

"అది ఎవరో అనామకులు ముద్రించిన మ్యాప్ కాదు రాంకుమార్!

మన మిత్రదేశమైన సోవియట్ రష్యా చేత ముద్రించబడ్డ మ్యాప్ అది. ప్రతి మూడేళ్ళకు ఒకసారి రివైజ్డ్

వరల్డు మ్యాప్‌ను పబ్లిష్ చేస్తుంది యునైటెడ్ సోవియట్ సోషలిస్టు రిపబ్లిక్స్.

అయితే ఈ మ్యాప్ ముద్రణ అధికారుల అజాగ్రత్త వలన జరిగిందా? లేక యితరత్రా యేమైనా రాజకీయ కారణాలున్నాయా అన్నది ముమ్ముందు తేలాల్సిన విషయం.

కాని యిప్పుడు....మనం తవాంగ్ జిల్లాలోని చైనీయుల స్థావరాల మీదకు సైనిక దాడి జరిపితే, చైనా కూడా యుద్ధానికి సిద్ధపడుతుంది. యుద్ధం మన లక్ష్యం కాదు.

రష్యా ప్రభుత్వం ముద్రించిన ఆ మ్యాప్ ఆధారంగా ఐక్యరాజ్యసమితిలో మన దేశంమీద ఫిర్యాదు చేస్తుంది చైనా.

ఆ భూభాగం తమదనీ, తాము అక్కడి ప్రజలనుండి పన్నులను కూడా వసూలు చేస్తున్నామనీ, ఆ ప్రదేశంలో ఒక హెలీపాడ్‌ను కూడా తాము నిర్మించామనీ, సాక్ష్యాధారాలతో తమ వాదనను నిరూపించడానికి ప్రయత్నిస్తుంది.

ఒకప్రక్క శాంతి ప్రవచనాలను వల్లిస్తూ, భారతదేశమే అన్యాయంగా తమ భూభాగంపై దురాక్రమణ సల్పుతుందని మనపై అభాండం వేయడానికి ప్రయత్నిస్తుంది.

యుద్ధం ఫలితం ఎలా వున్నా, నిజానిజాలు ఏమైనా ప్రపంచ దేశాలకు చైనీయులు నిర్మించుకున్న హెలీపాడ్ మన భూభాగంలో వారి సైనిక స్థావరాలు సాక్ష్యాలుగా కన్పిస్తాయి. మన పరిస్థితి ఇరకాటంలో పడుతుంది.

మన సైనికులు రంగంలోనికి దిగితే, ఆ విషయం వెంటనే చైనా సైనికులు పసిగడతారు.

అందుకే. మూడో కంటికి తెలియకుండా ఆ సైనిక స్థావరాన్ని, హెలీపాడ్ తో సహా సర్వనాశనం చేయాలి చాలా రహస్యంగా.

ప్రభుత్వం మన సి.బి.ఐ.కు ఈ పనిని అప్పగించింది. నేను నీకు అప్పగిస్తున్నాను.

రాంకుమార్!

ఏం చేస్తావో, ఎలా చేస్తావో నీ యిష్టం. ఐ వాంట్ దట్ హెలీపాడ్ స్మాష్డ్ అవుట్."

అంతటితో తన పని అయిపోయిందన్నట్లు రిలాక్సింగ్ గా వెనక్కు వాలాడు కరుణాకర్. కుర్చీలోనుండి లేచి నిలబడ్డాడు రాంకుమార్.

"చేస్తాను సర్. ఐ విల్ డూ ద బెస్టు."

రాంకుమార్ ముఖంలో పట్టుదల, కర్తవ్యదీక్ష కొట్ట వచ్చినట్లు కన్పిస్తున్నాయి.

కోటు జేబులోనుండి ఒక బ్రౌన్ కవర్ ను తీసి రాంకుమార్ కు అందించాడు కరుణాకర్.

రాంకుమార్ ఆత్రంగా ఆ కవర్ను తెరిచాడు. గులాబిరంగు కాగితంపై టైప్ చేయబడ్డ అని అక్షరాలు.

'రాంకుమార్ కు ఆర్మీ కమాండర్ హోదాను కల్పిస్తూ ఆ క్షణంనుండీ అతడి ఆజ్ఞలను తూ.చ. తప్పకుండా పాటించమని, బోర్డర్ సెక్యూరిటీ దళాలకూ, అరుణాచల్ స్టేట్ పోలీసు విభాగానికి భారత రాష్ట్రపతి పేర జారీ చేయబడ్డ ఆజ్ఞా పత్రం' అది.

"ఐ థింక్ ఇట్ విల్ డూ ఫర్ యూ!" నవ్వుతూ అన్నాడు కరుణాకర్. చిరునవ్వు నవ్వాడు రాంకుమార్.

తన బాస్ కు సెల్యూట్ చేసి, చకచకా నడుచు కుంటూ ఆ గదిలోనుండి వెళ్ళిపోయాడు అతడు.

3

మసక చీకట్లు ముసురుకుంటున్న వేళ.

సుమదోళోంగ్ లోయలోనికి ప్రవేశించాడు ఒక యువకుడు.

మొలకు చుట్టుకున్న మోకాళ్ళు దిగని ముతక నేత గుడ్డా, మెడలో పూసల పేర్లూ, చెవులకు రాగిపోగులూ, తైల సంస్కారం ఎరుగని వత్తయిన జుట్టూ.... అచ్చం అస్సామీ గిరిజన యువకునిలా వున్నాడతడు.

సుమదోళోంగ్ గూడెం పొలిమేరల్లో అతడిని అటకాయించారు చైనా సైనికులు. అతడిని నఖశిఖపర్యంతం సోదా చేశారు.

అతని భుజానవున్న కావడిలో అరమగ్గిన రేగుపళ్లూ, ఒక సొరకాయబుర్రలో పట్టిన పుట్టతేనె. పులియబెట్టిన యాక్ పశువుల పాలూ తప్ప, అనుమానింపదగ్గవేమీ కనిపించలేదు వారికి.

గూడెం నాయకుడు గోమా గోకు మారపు బంధువుననీ, తన పేరు బిగూ అని చెప్పాడతడు.

కాసిన్ని రేగుపళ్ళనూ, ఇంత పుట్టతేనెనూ తీసుకొని విడిచిపెట్టారు ఆ సైనికులు.

కావడి మోసుకుంటూ వస్తున్న ఆ నూతన యువకుని వంక ఆశ్చర్యంగా చూశారు ఆ గూడెం మనుషులు. అతడు తిన్నగా నాయకుని గుడిసె ముందుకుపోయి ఆగాడు.

నాయకుని గుడిసె మిగిలినవారి గుడిసెలకన్నా విశాలంగా, ఎత్తుగా వుంది. గుడిసెముందు మెత్తయిన అరుగు వేదికలా వుంది. చుట్టూ నాలుగడుగుల ఎత్తున వెదురుబొంగులు కంచెలా పాతబడ్డాయి.

ఆ గుడిసెలోని విలక్షణత్వాన్ని చూసే, అది ఆ గూడెం నాయకుని నివాసమని సులువుగా పోల్చుకున్నాడు ఆ యువకుడు.

గూడెం వాసులంతా ఆ యువకుని వెనుకనే వచ్చి నాయకుని గుడిసెముందు గుమికూడారు.

నాయకుడు గోమాంగో గుడిసెనుండి బయటకు వచ్చాడు. ఆ యువకుని వంక ఆశ్చర్యంగా చూశాడు.

నాయకుని చూసి, మోకాళ్ళపై వంగి, తలను వంచి ఒక విచిత్రమైన అభివాదం చేశాడు ఆ యువకుడు.

ఈశాన్య భారతంలోని ఆదివాస తెగలలో అతి ప్రాచీనమైనదిగా చెప్పబడే సంతాల్ జాతివారు చేసే అభివాదం అది.

ఆ యువకుని వంక సాదరంగా చూశాడు నాయకుడు. గూడెం వాసులు కూడా ఆ యువకుని వంక గౌరవ భావంతో చూశారు.

ప్రాచీనమైన సంతాల్ జాతివారంటే ఆ గిరిజనులకు విపరీతమైన గౌరవం.

బిగూను కూడా సంతాల్ జాతి యువకునిగా భావించి అతడిపట్ల ఆదరణ చూపారు ఆ గూడెం వాసులు. నాయకుడు బిగూను తన గుడిసెలోనికి ఆహ్వానించాడు.

చమరీ మృగపు చర్మాలపైన కూర్చున్నారు వారు యిద్దరూ. వారితోపాటుగా గూడెం పెద్దలనిపించుకున్న అయిదారుగురు గిరిజన వృద్ధులు కూడా ఆ గుడెసెలోనికి వచ్చి కూర్చున్నారు.

ఇక విషయం చెప్పమన్నట్లుగా ఆ యువకుని వంక సాలోచనగా చూశాడు నాయకుడు.

"నా పేరు ఓగూ.

డోల్ బాజీ అడవులనుండి వస్తున్నాను. సంతాల్ దేవత టాండ్ బారో దీవెనలను మీకు తెచ్చాను.”

ఆ యువకుని అరచేతులను భక్తితో కళ్ళకు అద్దుకున్నాడు నాయకుడు గోమాంగో. మిగిలిన వృద్ధులు కూడా అతడి అరచేతులను కళ్ళకు అద్దుకున్నారు.

ఒక్కసారి వారి వంక క్రీగంట చూశాడు ఆ యువకుడు.

“మీ కష్టాలు తీరాలంటే, మీ బాధలు పోవాలంటే సంతాల్ దేవత టాండ్ బారోకు జాతర చేయండి.

ఆ అడవి దున్నల రేడు మీకు మేలు చేస్తాడు. ఈనాటికి సరిగ్గా ఆరవరోజున అమావాస్య వస్తోంది. ఆ రోజే మన జాతర జరగాలి.

కారు చీకటిలో, కారు ఎనుమును ఎక్కి, కాల యముడిలా వస్తాడు టాండ్ బారో. శత్రువులను శిక్షించి, ఆశ్రితులను రక్షిస్తాడు ”

అతడి మాటలను వింటుంటే వారి ముఖాలు ఆనందంతో విప్పారసాగాయి.

తమను ఉద్ధరించడానికి ఆ టాండ్ బారో స్వయంగా పంపిన దేవదూతలా కనిపించాడు ఆ యువకుడు.

అతడు సాలోచనగా వారి వంక చూశాడు.

“అయితే ఈ జాతర యెందుకు చేస్తున్నామనేది పైకి పొక్కకూడదు. అది రహస్యంగా వుంచాలి చివరకు మన గూడెం వాసులకు కూడా తెలియకూడదు.

మామూలుగా జాతరను చాటించండి. చుట్టాలనూ, పక్కాలను పిలుచుకోండి.

టాండ్ బారోను సేవించుకోవడానికి ఎన్నో జాతుల వారు, ఎందరో క్రొత్త ప్రాంతాలవారు వస్తారు. వారిని

అడ్డు పెట్టకండి. వారికి ఆశ్రయం యివ్వండి. అప్పుల్లా ఆదరించండి.

టాండ్ బాగో మేలు చేస్తాడు."

అతడి మాటలకు అంతా అంగీకారంగా తలలు ఆడించారు.

"మరొక్క మాట!

"ఎవరు అడిగినా నేను నాయకుడు గోమాంగోకు దూరపు బంధువునని చెప్పండి.

ఈ జాతర చేయమని నేను చెప్పినట్లు యెవరిదగ్గరా నోరు జారకండి" అంటూ, చివరిసారిగా వారిని హెచ్చరించాడు ఆ యువకుడు.

మరునాడు ఉదయమే....టాండ్ బాగో దేవత జాతర అమావాశ్య నాడు జరుగుతుందని గూడెంలో చాటింపు వేయబడింది.

4

అడవిలో ఒంటరిగా నడుచుకుంటూ పోతున్నాడు సంతాల్ యువకుడు బిగూ.

అతడి భుజానికి సారకాయబుర్ర వేలాడుతూంది. వీపుకు కట్టివున్న వెదురు బుట్టలో యేవో అరమగ్గిన ఫలాలు వున్నాయి.

అడవిలో పళ్ళు ఏరుకోటానికో, తేనెను పట్టటానికో వెళుతున్నాడనుకుంటారు అతడిని చూసినవారు.

చాలా సేపటినుండి అలా నడుస్తున్నాడన్న దానికి గుర్తుగా అతడి శరీరం చెమటలు పట్టి వుంది.

అతడు ఒక ప్రదేశానికి వచ్చాక ఆగాడు. ఎత్తుగా వున్న ఒక చెట్టు పైకి ఎగబ్రాకాడు. గుబురుగా వున్న కొమ్మల మాటున దాక్కున్న అతడిని గుర్తించడం ఇప్పుడు

ఎవరికైనా అసాధ్యమే!

తన భుజానికున్న సొరకాయ బుర్రను పైకెత్తాడు. దాని అడుగు భాగాన్ని పట్టుకొని గట్టిగా త్రిప్పేసరికి అది స్ప్రింగులున్న కప్పలా పైకి ఊడివచ్చింది.

అది చూడటానికి సొరకాయ బుర్రలా కనిపిస్తున్నా అందులో రెండు అరలున్నాయి. పై అరలో తేనె వుంటుంది. దానిని చూసినవారి కెవరికైనా ఆ సొరకాయలో యింకొక అర వుందనే అనుమానం కూడా రాదు.

క్రింది అరలోని బైనాక్యులర్‌ను పైకి తీశాడతడు. అది అత్యంత శక్తివంతమైన మిలటరీ బైనాక్యులర్. కొన్ని మైళ్ళదూరంవరకూ వున్న భూభాగాన్ని చాలా స్పష్టంగా అందులోనుండి చూడవచ్చు.

అతడు బైనాక్యులర్‌తో ఒక ప్రదేశంవైపు తదేకంగా చూడసాగాడు.

అతడు చూస్తున్న ప్రదేశం .... చైనా సైనికుల స్థావరం!

బలమైన ఐరన్ ఫెన్సింగ్ మధ్య రంగు రంగుల గుడారాలు కొట్టవచ్చినట్లు కనిపిస్తున్నాయి. అవి చైనా సోల్జర్స్ విశ్రాంతి తీసుకొనే బారెక్స్. వాటి చుట్టూ సాయుధులైన కొందరు సైనికులు పహారా తిరుగుతున్నారు.

ఆ స్థావరానికి కొన్ని గజాల దూరంలో మైదానంలా చదును చేయబడ్డ ప్రదేశం ఉంది. ఒక ప్రక్క ఎత్తయిన సిగ్నలింగ్ టవర్ ఉంది. అది ... హెలీపాడ్.

హెలీపాడ్ ప్రక్కనే ఒక వుడెన్ షెడ్ ఉంది. అందులోనుండి వస్తున్న శబ్దాన్నిబట్టి అది జనరేటర్ షెడ్ అని ఊహించాడు అతడు.

సైనిక స్థావరానికి, హెలిపాడ్ కు కావాల్సిన విద్యుత్ సరఫరా ఆ జనరేటర్ నుండే వస్తూంది.

ఆ స్థావరం, హెలీపాడ్, చుట్టూ కాపలా ఉన్న సైనికుల పొజిషన్స్...అన్నీ ఒక చిత్రంలా అతడి మెదడులో ముద్ర పడిపోతున్నాయి.

స్థావరం వద్ద, హెలీపాడ్ వద్ద కాపలా కాస్తున్న సైనికులను లెక్కించాడు అతడు. మొత్తం అరవై మందికి పైనే ఉన్నారు.

ఆ అరవై మంది ఒక బ్యాచ్ అనుకుంటే, ఒక్కొక్క బ్యాచ్ ఎనిమిది గంటలు పెట్రోలింగ్ చేస్తుంది అనుకుంటే. మొత్తం మూడు బ్యాచ్ లు కలిసి సుమారు రెండు వందలమంది సైనికులు ఉన్నారన్న మాట.

అతడు మనసులోనే లెక్కలు వేస్తున్నాడు.

ఆ రెండు వందలమంది సైనికులనూ ఎదుర్కోవడం పెద్ద సమస్యకాదు. కాని తమ మీద ఎటాక్ ప్రారంభమయిన మరుక్షణం చైనా సైనికులు ఆ విషయాన్ని ట్రాన్స్మిటర్స్ ద్వారా తమ హెడ్ క్వార్టర్స్ కు తెలియజేస్తారు.

ఇండో-చైనా బోర్డర్ ప్రాంతమైన ఆ సుమదో రోంగ్ లోయలోనికి చైనా సైనిక దళాలు చొచ్చుకు రావటానికి ఎంతో కాలం పట్టదు. అన్నిటినీ మించి వారు నిర్మించుకున్న హెలీపాడ్ ఉండనే ఉంది. హెలీకాప్టర్స్ ద్వారా అక్కడికి సైనికులు డంప్ చేయబడతారు.

సో...తమమీద ఎటాక్ ప్రారంభమయిందని వారు గ్రహించే లోగానే ఆ సైనికులను గట్టిగా అంతం చేయాలి.

తన అనుమానం నిజమయితే ఆ సిగ్నలింగ్ టవర్ లోనే ఆ సైనికులు వార్తలను పంపడానికి ఉపయోగించే ట్రాన్స్‌మిటర్ ఉండి తీరాలి.

ఇఫ్ .... సో...

ముందుగా నాశనం చేయాల్సింది....ఆ సిగ్నలింగ్ టవర్‌ను అనుకున్నాడతడు మనసులో.

అతడి మెదడులో యిప్పుడొక క్రొత్త వ్యూహం రూపు దిద్దుకుంటూంది.

'ఈ ఎటాక్ గూర్చి ఆ గిరిజనులకు ఏ మాత్రము కూడా తెలియకూడదనీ, నాగరికుల కొట్లాటలతో తమ భూమి అపవిత్రం కావడం ఆ గిరిజనులు సహించరనీ' అతడికి తెలుసు

అస్సాం పురాతత్వ శాఖాధికారి ప్రబోద్ కుమార్ మహంతో చెప్పిన మాటలు అతడి చెవులలో యింకా గింగురు మంటూన్నాయి.

నాలుగు రోజుల క్రితం....

అస్సాంలోని నవ్ గంగ్ పట్టణంలో....

పచ్చని లాన్‌లో వేయబడ్డ పేము కుర్చీలలో కూర్చుని కమ్మని అస్సామీ టీని త్రాగుతూ ప్రొఫెసర్ మహంతో ఇలా అన్నారు:

"ఈ గిరిజనులు ఒక విచిత్రమైన స్వభావం కలవారు. నాగరిక వాసుల ఛాయలు కూడా తమపై పడటం వీరు సహించలేరు.

నిరక్షరాస్యులైన వీరికి పరిస్థితిని విడమరచి చెప్పినా, అర్థం చేసుకొని మనకు సహాకరిస్తారనే ఆశలేదు.

ఆ కన్య సీమలో అత్యంత రహస్యంగా మన ప్రణాళిక పూర్తి కావాలంటే, మనకు ఆ గిరిజనుల ఆశ్రయం,

సహాకారం ఉండి తీరాలి.

కాని, వచ్చిన చిక్కల్లా యిదేమిటంటే, వారు మన మాట వినరు. మనతో సహకరించరు."

"పోనీ, వారు ఎవరి మాటలను గౌరవిస్తారు ప్రొఫెసర్?" అన్నాడు ఆ యువకుడు.... పాట్‌లోని టీని కప్పులోనికి వంచుకుంటూ.

ఒక్క క్షణం కన్నులను అరమోడ్చి ఆలోచించాడు మహంతో.

అవిభక్త అస్సాంలోని ప్రాచీన వన్యజాతులను గుర్తుకు తెచ్చుకుంటున్నాడు అతడు.

"గోండ్....మిజో....నాగా....స....స....

సంతాల్!"

అతడి పెదవులు చిరునవ్వుతో విచ్చుకున్నాయి.

"ఆఁ సంతాల్ జాతి వారంటే వారికి విపరీతమైన గౌరవం. వారి మాటలను వేదవాక్కుల్లా వింటారు.

కాని....ఆ సంతాల్ జాతివారు వీరికంటే మూర్ఖులు. నాగరికులంటేనే వారికి విపరీతమైన అసహ్యం."

త్రాగుతున్న టీకప్పును టీపాయ్ మీద ఉంచాడు ఆ యువకుడు.

"ఆ సంతాల్ జాతి గూర్చి కాస్త వివరంగా చెప్పండి ప్రొఫెసర్" అన్నాడు.

సంతాల్‌ల గురించి తనకు తెలిసిన వివరాలన్నింటినీ విపులంగా చెప్పాడు మహంతో.

చివరగా యిలా అన్నాడు:

"మైడియర్ యంగ్ మాన్!

ఒక్క విషయం గుర్తుంచుకో.

ఈ గిరిజనులు దేనినైనా భరిస్తారు. ఎన్ని కష్టాలనైనా

సహిస్తారు. కాని తమ మతానికీ, నాగరికతకు ఎవరైనా, ఏదైనా ద్రోహం తలపెట్టారని తెలిస్తే మాత్రం వారు సహించరు.

మతం పేరుతో తమను మోసం చేసే వారిని సర్వ నాశనం చేయనిదే వారు వదలిపెట్టరు.

బీ.... కేర్ ఫుల్ !...."

సరిహద్దులలో నున్న ఆ గిరిజనుల మత విశ్వాసాలను గాయపరచడం ప్రభుత్వానికి కూడా యిష్టంలేదన్న విషయం అతడికి గుర్తుంది.

ప్రొఫెసర్ మహంతో వద్ద శలవు తీసుకొని అతడు వచ్చేశాడు. ఆ రోజు రాత్రే.... ప్రొఫెసర్ మహంతో విచిత్రంగా అదృశ్యమయ్యాడు.

5

సుముదోకోంగ్ పర్వతాలను ఒరుసుకొని, గల గలా ప్రవహిస్తూంది లూహిత్ నది.

ఎక్కడో మానస సరోవర ప్రాంతంలో జన్మించిన ఆ నది, టిబెట్ పీఠభూమిలో సంగ్ పో నది పేరుతో ప్రవహించి, అరుణాచల్ ప్రదేశ్ లో లూ హి త్ గా రూపాంతరం చెంది, ఆ తరువాత అస్సాం భూభాగం లోనికి చొచ్చాక, బ్రహ్మపుత్రా నదికి ఉపనదిగా మారు తుంది.

ఆ నదీ జలాలను యెంతో పవిత్రమైనదిగా భావిస్తారు ఆ గిరిజనులు. ఆ నది ఒడ్డున టాండ్ బారో దేవత జాతరకు యేర్పాట్లు జరుగుతున్నాయి.

నది ఒడ్డున కొంత మేర చెట్టూ, చేమా కొట్టివేయబడి పెద్ద మైదానంలా నేలంతా చదును చేయబడింది. ఓ ప్రక్క బిగూ నేతృత్వంలో ఎనిమిదడుగుల టాండ్ బారో

కొయ్య విగ్రహాన్ని చెక్కుతున్నాడు గూడెం లో వస్త్రంగం తెలిసిన ఒక గిరిజనుడు. డప్పులూ, వాసె కోలలూ సిద్ధం చేయబడ్డాయి.

అమావాశ్య ముందు రోజు నుంచీ సందడి మొదలయింది. చుట్టాలూ, పక్కాలతో గూడెం కళకళలాడుతుంది.

నాగాలూ, మిజోలూ, అస్సామీలూ....ఒక్కరేమిటి యెన్నో జాతులవారు గుంపులు గుంపులుగా కుమదో కొంగకు చేరుకున్నారు.

అంతకుంది క్రొత్తవారు ఒక్కసారిగా వచ్చేసరికి పరీక్షించడం చైనా సైనికులకు సాధ్యపడలేదు.

'జాతరకు క్రొత్తవారు రాకూడదని ఆంక్షలు విధిద్దామంటే, అది వారి మత విశ్వాసాలపై దెబ్బతీసినట్లు అవుతుంది. అప్పుడు మొత్తం ఆ గిరిజన జాతులన్నీ తనపై తిరుగుబాటు చేయవచ్చు.'

జాతర ఎలాగూ ఒక్క రోజులో అయిపోతుంది; కాబట్టి క్రొత్తవారంతా యెవరి స్వస్థలాలకు వారు వెళ్ళిపోతారు. ఈ ఒక్కరోజు చూసీ చూడనట్లు ఆ గిరిజనులను వదిలేస్తే సరి' అనుకున్నారు చైనా సైనికులు.

నదీ తీరాన... పెద్ద తీర్ధమే కూడింది.

కాల, పలాశ దారువుల క్రింద చిన్న చిన్న కొట్లు వెలిశాయి. పూసల పేరులు, పిల్లంగోరులు, అద్దాలు, సిల్వర్ గిన్నెలూ, రంగు రంగుల అద్దకాలు వేసిన మతక గుడ్డలూ తుంగ చాపలమీద కుప్పలుగా పోసి అమ్ముతున్నారు షావుకార్లు.

అడవి కన్నె పడుచులు తలలో సీయపుష్పాలు, ధాతుక పుష్పాలు తురుముకుని వచ్చారు. కొందరు తల మీద వంకర ముడివేసి, కొయ్య దువ్వెనకు చుట్టి అలంక

రించుకున్నారు.

తీర్థం చూడటానికి వచ్చిన కొందరు చైనా సైనికులు బలంగా, అందంగా, యవ్వనంతో మిస మిసలాడుతున్న ఆ గిరిజన యువతుల వంక ఆబాగా చూడసాగారు.

పిల్లలు నువ్వుల వుండలు, పాకం పట్టిన సెనగవుండలూ కొనుక్కుని తింటున్నారు.

తీర్థానికి కొద్ది దూరంలో మద్దిచెట్ల తోపులో ఒక చోట, చాలామంది చేరి వంటలూ భోజనలూ కావిస్తున్నారు. వాళ్ళకోసం తీర్థంలో ఒకప్రక్క కూరలూ మజ్జిగా అమ్మే దుకాణాలు వున్నాయి.

పచ్చి మద్ది ఆకులలో పొట్లాలు కట్టిన తరిగి ఎండబెట్టిన చేపలు, చిన్న చిన్న గుడ్లు అమ్ముతున్నారు. ఎర్రచీమ గుడ్లు ఇక్కడి వాళ్ళకి చాలా ఇష్టం. ఇవికాక, బొప్పాయి పళ్ళు ఎండురేగు పళ్ళు, జామిపళ్ళు, పుట్టతేనె వుండనే వున్నాయి.

ఇక్కడ రొక్కంలో వ్యాపారంలేదు. దుకాణదార్లు తమ సరుకును డబ్బుకు బదులు ఆవాలు తీసుకొని అమ్ముతున్నారు. పురాతనమైన బార్టర్ సిస్టమ్ యిక్కడ యింకా అమలులో వుంది.

ఈ పద్ధతిలో వాళ్ళు అమ్మేసరకు విలువకి అనేకరెట్లు విలువగల ఆవాలు సంపాదిస్తున్నారు.

తెలివిగలవాడు. తెలివి తక్కువవాణ్ని మోసగించి, ఎక్స్ప్లాయిట్ చేసి లాభంపొందే ఆధునిక ఆర్థిక సిద్ధాంతానికి అంకురార్పణ సరిగ్గా యిలాంటిచోటే జరిగి వుంటుంది.

ఆ తీర్థం మొత్తంమీద ఒకే ఒక కొట్టులో మాత్రం

ఒక గోండ్ వృద్ధుడు ఆవాల కొట్టు పెట్టాడు. కాని ఆతడి దగ్గర ఆవాలు కొనేవారే లేరు.

అవును మరి. ఆ గిరిజన సీమలలో ద్రవ్యమారకానికి మీడియంగా వ్యవహరించే ఆవాలను కొనే మూర్ఖులెవరు వుంటారు? కొండవాలుల అంతట యెక్కడ చూసినా కావలసినంత ఆవ పంట.

తీర్థానికి వచ్చిన చాలామంది యువతీ యువకులు ఆ వృద్ధుడితో పరిహాసాలాడి పోతున్నారు.

“ఏం తాతా! బేరం ఎలాగుంది?”

“ఆఁ.... ఇప్పుడేం బేరం.”

“చీకటి పడితే బాగుంటుందా?”

“జాతర మొదలవ్వాలికదా, అప్పుడుంటుంది అసులు బేరం!”

“అదే ...ఎప్పుడో?”

“ప్రసాదం పంచాలి, తినాలి. ఆ తరువాత కదా మిగులూ, తగులూ బేరం యేదైనా!”

“బేరం ఎక్కడో?”

“యింకా ఇక్కడెందుకు? అక్కడే!”

ఈ మాటలక్యాక పక పకా నవ్వుకుంటూ వెళ్ళిపోతున్నారు ఆ యువతీ, యువకులు.

అయితే విచిత్రమయిన విషయం యేమిటంటే ఆ వృద్ధుడిని పలుకరించి, పరాచికాలాడిన యువతీ, యువకులంతా యివే ప్రశ్నలు అడిగారు. అతడు ఇవే సమాధానాలు చెప్పాడు.

ఆ మాటలద్వారా ఒక రహస్యమయిన వర్తమానాన్ని వారు ఒకరి కొకరు అందించుకుంటున్నారన్న

అనుమానం ఎవరికైనా వచ్చే ఆస్కారమే లేదు.

చీకటి పడటంతో నే కొట్టును మూసేసాడు ఆ వృద్ధుడు.

6

షవర్‌లో నుండి వర్షం జల్లులా నీరు పడుతూంది. షవర్ క్రింద నిలబడ్డ అపర్ణాసేన్ నగ్న దేహం పాల రాతిలా మెరుస్తుంది.

బాత్‌రూమ్ తలుపు కీ హోల్ నుండి ఆమె నగ్న సౌందర్యాన్ని ఆబగా చూస్తున్నాడు ప్రొఫెసర్ మహాంతో.

తలపైనుండి భుజాల మీదికి జాలు వారుతున్న నీరు కంఠాన్ని చుట్టి, పయోధరాల మధ్యనుండి ఒక ధారలా సన్నని పొట్టమీదకు జారుతుంటే నిమ్నోన్నత పర్వత సానువుల మధ్య వురకలు వేస్తూ ప్రవహించే బ్రహ్మపుత్ర గుర్తుకు వచ్చింది అతడికి.

వీపున పడిన జల్లులు, వెన్ను నుండి క్రిందకు వరదలా దూకి, ఎత్తయిన పిరుదులను దాటిపోలేక, నడుమున మెలి తిరిగి వడియై, కటిలో సుడియై, ఆపై ఊరువుల మీద ధారలుగా విడిపోతున్న స్నానపు నీటిలో గంగానదిని ఊహించుకుంటున్నాడతడు.

ఎంతయినా జియాలజిస్టు కదా!

అపర్ణాసేన్ అతడి సెక్రటరీ.

నిండుగా కప్పుకున్న చీరలో నుండి కనిపించని ఆమె అందాలను ఊహించుకుంటూ నే మగవారు తమ మతులను పోగొట్టుకొనే అందం ఆమెది.

యిక, ఆమె నగ్న సౌందర్యాన్ని చూస్తే.... పిచ్చెక్కిపోదూ! ప్రస్తుతం మహాంతో స్థితి అలాగే వుంది.

కోరికతో అతడి శరీరం సలసల కాగిపోతుంది. పురి

ఎక్కువ నరాలు జీవ్వుమంటున్నాయి.

ప్రొఫెసర్ మహంతో దొంగచాటుగా తనను చూస్తున్నాడని అపర్ణాసేన్ కు తెలుసు. అతడిని మరి కాస్త అల్లరి పెడదామన్న చిలిపి ఊహ ఆమెలో చోటు చేసుకుంది.

ఒక్కసారి తమకంగా కళ్ళు విరచుకుని అతడికి ఎదురుగా తిరిగింది.

అంతే!

అతడి గొంతులో తడి ఆరిపోయింది. ఊపిరి తీయడం కూడా మర చిపోయాడతడు.

పదిమందికీ విద్యా, బుద్ధులు నేర్పాల్సిన ప్రొఫెసర్, బాత్ రూమ్ సందులోనుండి చాటుమాటుగా ఒక అమ్మాయి నగ్నసౌందర్యాన్ని చూసే పీపింగ్ టామ్ స్థితికి దిగజారాడంటే....అందులో అతని తప్పేంలేదు.

వారం రోజుల క్రితం....

ప్రొఫెసర్ మహంతో, అతడి సెక్రటరీ అపర్ణాసేన్ ఒక గదిలో బంధింపబడ్డారు.

ఒక విధంగా వారు బందీలు కారు. ఆ గదిలో వారికి సకల సదుపాయాలూ అమర్చబడ్డాయి.

ఫ్రిజ్, టీ.వీ. టేప్ రికార్డర్, బుక్స్, వారికి యిష్టమైన భోజనం....ఒక్కటేమిటి? వారికి ఏ లోటూ లేదు ఆ గదిలో నుండి బయటకు పోవడానికి స్వేచ్ఛ తప్ప.

తమను ఎవరు, ఎందుకు అక్కడ బంధించారో అతడికి అర్థం కాలేదు.

అయితే ఇప్పుడు అతడు దాన్ని గూర్చి ఆలోచించటం లేదు. అతడి ఆలోచనలు యిప్పుడు అపర్ణా సేన్ చుట్టూ తిరుగుతున్నాయి.

అందమైన ఒక యువతితో ఒకే గదిలో ఏకాంతంగా ఒక రాత్రంతా వుండాల్సివస్తే బ్రహ్మకైనా రిమ్మ తెగులు పుడుతుంది.

ఆఫ్టరాల్! అతడు ఉప్పూ, కారం తింటున్న మామూలు మనిషి. కాకుంటే. తనకున్న సోషల్ స్టేటస్ నుండి క్రిందకు దిగిరావడానికి అతడికి ఆరు రోజులు పట్టింది.

అయితే....

తన అందాల సెక్రటరీ అపర్ణాసేన్ సి.బి.ఐ.కు చెందిన ఇన్‌ఫార్మర్ అనీ, తన రహస్యాలు తెలుసుకునేందుకు తనపై ప్రయోగించబడ్డ అస్త్రమనీ అతడికి తెలియదు.

అందుకే అమాయకంగా ఆమెకోసం అర్రులు చాస్తున్నాడతడు.

తమకు యెవరిమీదనైనా అనుమానం కలిగినప్పుడు, అలాంటివారి దగ్గర అపర్ణాసేన్‌లాంటి వారిని ప్లాంట్ చేస్తుంది. సి.బి.ఐ. వారిని ఇన్‌ఫార్మర్స్ అంటారు.

తాము పనిచేసే సంస్థల లేక వ్యక్తుల రహస్యాలను సి.బి.ఐ.కు అందజేసినందుకుగాను ఆ ఇన్‌ఫార్మర్స్‌కు పెద్ద మొత్తంలో పారితోషికాలు ముడుతుంటాయి.

అపర్ణాసేన్ కూడా అలాంటి ఇన్‌ఫార్మర్!

గది బయట మహాంతో పడుతున్న అవస్థకు తలవంచుకొని ఆమె తనలో తాను నవ్వుకుంది.

ఈ ఎసైన్‌మెంట్‌కు తనను నియమిస్తూ సి.బి.ఐ. చీఫ్ కరుణాకర్ అన్నమాటలు ఆమెకు గుర్తుకు వచ్చాయి.

'అపర్ణా! నేను చెప్పేది జాగ్రత్తగా విను.

ఇండో-చైనా సరిహద్దు రేఖను మెక్‌మోహన్ లైన్ అంటారు. ఇంతవరకూ ఆ రేఖ ఆధారంగానే మన రెండు

దేశాల సరిహద్దులూ నిర్ణయింపబడుతున్నాయి.

అయితే.... ఈ మధ్యలో చైనా ఆ రేఖను దాటి మన భూభాగాన్ని అక్రమంగా ఆక్రమించుకోవాలని ఎత్తులు వేస్తుంది. సరిహద్దులను మార్చి, క్రొత్త మాప్‌లను ముద్రించింది.

ఈ సమయంలోనే మరో ఆందోళనకరమైన విషయం మా సి.బి.ఐ. దృష్టికి వచ్చింది.

అది: ప్రొఫెసర్ మహాంతో వ్రాస్తున్న 'ది జియోగ్రఫీ ఆఫ్ నార్తు—ఈస్టరన్ ఇండియా' అన్న పుస్తకం.

భారత ఈశాన్య సరిహద్దుల గురించి క్షుణ్ణంగా చర్చింపబడిందట ఆ పుస్తకంలో. అంతేగాక మెక్‌మోహాన్ సరిహద్దు రేఖ గూర్చి కొన్ని క్రొత్త వ్యాఖ్యానాలు వ్రాయబడ్డాయట అందులో

ఆ వ్యాఖ్యానాలు చైనాకు మేలుకూర్చేవిగానూ, మన దేశాన్ని ఇబ్బందిలో పెట్టేవిగాను వున్నాయట!

మన శత్రు దేశానికి అనుకూలంగా మహాంతో ఆ పుస్తకం ఎందుకు వ్రాస్తున్నట్లు?

అతడు శత్రు దేశం మనిషా? అది నీవు తెలుసుకోవాలి. వెంటనే మాకు తెలియజేయాలి.

అంతేకాదు. ప్రొఫెసర్ మహాంతో భారత దేశంలో పేరుపొందిన జియాలజిస్టులలో ఒకరు. అలాంటి వ్యక్తి వ్రాసిన ఆ పుస్తకం వెలుగులోనికి వచ్చిందంటే.... దాని ఆధారంగా చైనా ఐక్యరాజ్య సమితిలో మన దేశంమీద దుమారం లేపుతుంది. మహాంతోకు అంత విలువ వుంది.

'మహాంతో వ్రాసిన పుస్తకం ఆధారంగా మెక్‌మోహాన్ రేఖను పరిశీలిస్తే అరుణాచల్ ప్రదేశ్ చైనా భూభాగంలోనిదేనని' చెప్పి ఏ చైనా విదేశాంగ మంత్రో

అనినా మనం ఆశ్చర్యపోనవసరంలేదు.

ఆ పరిస్థితి రాకముందే మనం జాగ్రత్తపడాలి.

సో....ఆ పుస్తకంలోని పూర్తి వివరాలు, ఏ ఆధారాలతో మహాంతో క్రొత్త వ్యాఖ్యానాలు వ్రాయడానికి సాహసిస్తున్నాడో ఆ ఎవిడెన్షియల్ డాక్యుమెంట్స్ నాకు కావాలి.

అపర్ణా!

నీ చాకచక్యంమీద మన దేశ భవిష్యత్ ఆధారపడి వుంది. బీ కేర్ ఫుల్ !"

ఆలోచనలనుండి తేరుకున్న అపర్ణ టవల్ ను వంటికి చుట్టుకుని బయటకు నడిచింది.

తన వంక తడబడుతూ చూస్తున్న మహాంతోను చూసి చిలిపిగా నవ్వింది ఆమె. ఆ నవ్వు అతడికి కొండంత ధైర్యాన్ని యిచ్చింది.

టవల్ ను విడిచి పలుచని నైటీని ధరించింది ఆమె. ట్రాన్స్పరెంట్ నైటీలోనుండి ఆమె నిండయిన యవ్వన బిగువులు బరువుగా కదులుతూ అతడిని మరింత రెచ్చగొట్టాయి.

ఇక ఆగలేక, పట్టలేని తమకంతో ఆమెను కౌగలించుకున్నాడతడు. లతలా అతనిని పెనవేసుకుపోయింది ఆమె. ఆత్రంగా ఆమె నైటీ గుండీలను ఊడదీసాడతడు.

అయితే....ఆ గదిలో జరుగుతున్న వారి రాసక్రీడ అంతా వీడియో కెమేరాతో షూట్ చేయబడుతుందన్న విషయం వారిద్దరికీ తెలియదు.

7

చీకటి పడింది.

జాతర ప్రారంభమయింది.

కాగడాల వెలుగులో పసుపూ, కుంకుమా లక్కా, నల్లజీడి రంగూ పూయబడ్డ టాండ్ బారో దారు విగ్రహం ధగ ధగా మెరుస్తూంది,

కుసంభ పూలూ, మోదుగ పూలూ కలిపి కట్టిన మాలలతో ఆ విగ్రహం అలంకరింపబడింది. విగ్రహం పాదాల చెంత నున్న పెద్ద రాతిచిప్పలోని కణ కణ లాడుతున్న నిప్పులమీద వృద్ధ పూజారి గుగ్గిలపు పొడిని జల్లుతున్నాడు.

పొడిని చల్లినప్పుడల్లా, తెల్లని పొగ కుప్పుమని పైకి లేస్తుంది. కమ్మని గుగ్గిలపు వాసన నలుదిక్కులా వ్యాపిస్తుంది.

డప్పులూ, డోళ్ళూ, వాసెకోళ్ళూ, పిల్లనగ్రోవులూ, శంఖాలూ, కొమ్ముబూరలూ .... అన్నీ ఒక్కసారిగా మ్రోగుతుండటంతో పుట్టిన ఒక విచిత్రమైన శబ్దం అక్కడున్న వారందరిలో ఒకవిధమైన ఆవేశాన్ని పుట్టిస్తుంది.

పులియబెట్టిన యాక్ పశువుల పాలూ, ఇప్పసారా కావలసినవారికి కావలసినంత పోయబడుతూంది.

ఆడా, మగా తేడా లేకుండా అంతా ఆనందంగా మధువును గ్రోలుతున్నారు. మధువుతో మత్తెక్కిన కళ్ళతో తూలుతూ, సోలుతూ ఆడుతున్నారు, పాడుతున్నారు.

గంతే ఓపిక లేని ముసలివారు, తీరిగ్గా కూర్చుని, కాల్చిన అడవికోళ్ళ మాంసాన్ని నములుతూ ఆ సంబరాన్ని చూస్తున్నారు.

టాండ్ బారో విగ్రహానికి కాస్త దూరంలో ఒంటరిగా కూర్చుని వున్నాడు ఈ సంబరానికి అసలు కారకుడైన సంతాల్ యువకుడు బిగూ.

జట్లు కట్టుకుని నాట్యం చేస్తున్న కొందరు యువతీ యువకులు మాటి మాటికీ అతనివంకే చూస్తున్నారు.

వారంతా పరాయి ప్రాంతాల నుండి వచ్చిన వివిధ జాతులకు చెందినవారు. తీరంలో ఆవాలకొట్టు పెట్టిన గోండ్ వృద్ధునితో పరిహాసాలాడినవారు వారే.

ఆ యువతీ యువకులంతా తన మెసేజ్ కోసమే ఆత్రంగా యెదురుచూస్తున్నారని బిగూకు తెలుసు.

కాని, అతడు యింకొకరి దగ్గరనుండి మెసేజ్ కోసం యెదురుచూస్తున్నాడు. అతడికి మెసేజ్ నందించాల్సిన వ్యక్తి, జాతరకు దూరంగా మద్ది చెట్ల తోపులోనున్నాడు.

ఆ వ్యక్తి....గోండ్ వృద్ధుడు.

చీకటిలో, ఒంటరిగా ఆవాల బస్తాల మధ్య కూర్చున్న అతడిని చూసిన ఒకరిద్దరు....'పాపం అమ్ముడు పోని ఆవాలకు కాపలాగా కూర్చున్నాడు' అనుకున్నారు.

కాని, అతడి ముందున్న ఆవాల బస్తాల మధ్య ఒక హైపవర్ ట్రాన్స్‌మిటర్ వుందని దాని ద్వారా ఒక సీక్రెట్ ఎస్టైన్‌మెంట్‌కు చెందిన అతి ముఖ్యమైన సమాచారం ఎక్స్‌ఛేంజ్ చేయబడుతూందని యెవరూ ఊహించలేరు.

అతడు షిల్లాంగ్ నుండి వచ్చే ఒక మెసేజ్ కోసం యెదురుచూస్తున్నాడు,

ఒక్కొక్క క్షణం గడుస్తోన్న కొద్దీ అతడిలో టెన్షన్ అధికమవసాగింది.

8

ఎత్తయిన ఆమె గుండెలమీద అలసటగా తల వాల్చాడు అతడు. ఒక గొప్ప అనుభవానికి సుస్తుగా

మిగిలిన చిరుచెమట బిందువులు అతడి నుదుట మిల మిలా మెరుస్తోన్నాయి. సంతృప్తితో కూడిన చిరునగవు ఆమె పెదవులమీద నర్తిస్తోంది.

అరమోడ్చిన కనురెప్పలను పైకెత్తి అతనివంక ప్రేమగా చూసిందామె. కుడిచేతితో లాలనగా అతడి తల ముంగురులను సవరించింది.

ఆమె చేయి ఎత్తడంలో బరువుగా కదిలిన పయోధరాలు అతడి చెంపలను తాకుతూ, నాశికను మీటుతూ, చుబుకాన్ని స్పృశిస్తూ, కపోలాన్ని ముద్దిడుతూ అతడిని ఉక్కిరిబిక్కిరి చేశాయి.

మెత్తని ఎత్తులను అతడి పెదవులు సుతిమెత్తగా వత్తడంతో ఎదలో పుట్టిన పులకరింత నిలువెల్లా ప్రాకటంతో ఆమె మత్తుగా మూల్గింది.

గాలి కూడా ఆ గదిలో క్షణంసేపు స్తంభించి పోయింది. అప్పుడు....ఆ నిశ్శబ్దాన్ని చీలుస్తూ ఆమె ఎర్రని పెదవులు మెల్లగా విచ్చుకున్నాయి.

"మనలను యిక్కడ యెవరు బంధించారో మీకు తెలుసా ప్రొఫెసర్?"

"ఊహుఁ!"

తెలియదన్నట్లు తలను అడ్డంగా ఊపాడు అతడు.

"నాకు తెలుసు!"

"ఎవరు?" అడిగాడతడు ఆశ్చర్యంగా.

"ఇండియన్ సి.ఐ.బి.!!"

అంతే! ఛిల్లున ఎవరో కొరడాతో వెన్నుమీద చరిచినట్లయింది అతడికి.

ఒక్క వుదుటున లేచికూర్చున్నాడతడు. ఆమె మాత్రం అలాగే పడుకుని వుంది.

ఆ భంగిమలో ఆమె అద్భుతంగా వుంది. ఫ్లోర్ సెంట్ దీప కాంతిలో ఆమె నగ్న దేహం తళ తళా మెరుస్తూంది.

అయితే ఇప్పుడు అతడి దృష్టి ఆమె నగ్న సౌందర్యం మీద లేదు. ఆమెవంక కలవరంగా చూశాడతడు.

"అవును ప్రొఫెసర్!

మీరు చైనా దేశపు ఇన్ ఫార్మర్ అని సి.బి.ఐ.కి తెలిసిపోయింది.

సి.బి.ఐ. ఏజెంట్ రాంకుమార్ మిమ్మల్ని కలసి, కుమదోరాంగ్ లోయ గురించి మాట్లాడాడు గుర్తుందా? అతడు మీ ప్రహరీ గేటు దాటకముందే మీరు స్పృహ తప్పి పడిపోయారు.

ఎందు చేత?

మీరు త్రాగిన టీలో అతడు తెలివిగా మత్తుమందు కలపడంచేత. తెలివితప్పిన మిమ్మల్ని యిక్కడకు రహస్యంగా చేర్చారు. ఎందుకు?

మీరు రాంకుమార్ గురించి, కుమదోరాంగ్ లోయ లోని చైనా సైనికులకు మెసేజ్ పంపించకుండా, సి.బి.ఐ. యిక్కడ మిమ్మల్ని బంధించింది.

మీరు శత్రుదేశం మనిషని సి.బి.ఐ.కు ముందుగానే తెలుసు. అయినా రాంకుమార్ మిమ్మల్నే సంప్రదించాడు.

ఎందుకో తెలుసా?

అతడికి కావలసిన వివరాలు చెప్పగలిగే వ్యక్తి మీరొక్కరే గనుక."

ఆమె చెబుతున్న ఒక్కొక్క మాట వింటున్నకొద్దీ భయంలో అతడి ముఖం పాలిపోసాగింది.

"ఇదంతా నీకెలా తెలుసు?" హీన స్వరంతో అన్నా

డతడు.

"నేను సి.బి.ఐ. మనిషిని కనుక!" కూల్ గా అంది ఆమె.

అంతే! ప్రక్కలో బాంబుపడ్డట్లు ఉలిక్కిపడ్డాడు అతడు. అతడి ముఖంలో రక్తం యింకిపోయింది. ఆమె వంక బ్లాంక్ గా చూశాడతడు.

అతడి వంక చూసి చిన్నగా నవ్వింది ఆమె.

"దేశ ద్రోహానికి శిక్షను అనుభవిస్తూ జీవితాంతం ఖైదీగా బ్రతకటం కష్టం కదూ!"

ఆమె వంక కలవరంగా చూశాడతడు.

'అపర్ణ సి.బి.ఐ. ఇన్ ఫార్మర్ అని చెబుతోంది. సాధారణంగా ఇన్ ఫార్మర్స్ పని చేసేది డబ్బుకోసం. మరి...ఆ డబ్బుతో నే అపర్ణను లొంగదీసుకుంటే...?

అతడికి అపర్ణ చాలా కాలంగా తెలుసు.

పేదరికంలో పుట్టి, పెరిగిన ఆమెకు పేదరికం అంటే తగని అసహ్యం.

సి.బి.ఐ. యిచ్చే డబ్బుకు ఆశపడి, తనను ట్రాప్ చేయడానికి, తన శరీరాన్ని సైతం తనకు ఎర చూపిందంటే ఆమె కరెన్సీకోసం యేమయినా చేస్తుందన్న మాట.

మానంపట్ల గౌరవంలేని మనిషికి, దేశంపట్ల మాత్రం భక్తి యెలా వుంటుంది?'

అతడిలో యేదో ఆశ రెప రెపలాడసాగింది.

"అపర్ణా! ఈ చెరనుండి నన్ను తప్పించగలవా?" ఆమె కళ్ళలోకి చూస్తూ అడిగాడతడు.

"తప్పిస్తే....నాకేమిటి లాభం?"

"లాభం వుంది అపర్ణా!

నీవు జీవితాంతం ఖర్చుపెట్టినా తరగనంత డబ్బు యిప్పిస్తాను. కావాలంటే నాతోపాటు నిన్ను చైనా తీసుకువెళ్తాను. అక్కడనుండి నీవు యే స్విట్జర్లాండో, అమెరికాకో పోయి హాయిగా బ్రతకవచ్చు.

మనిషి సుఖపడాలంటే డబ్బు కావాలి అపర్ణా! నేనూ.... నా దేశం అనుకుంటే నీ బ్రతుకు గొర్రెతోక బెత్తెడు లాగానే వుంటుంది. నాతో చేయి కలుపు. కలలోకూడా ఊహించని అంత సుఖి నిన్ను చేస్తాను."

ఆమె కళ్ళు ఆశగా మెరిశాయి.

రెండు నిమిషాలు ఆమె మౌనంగా ఆలోచిస్తూ వుండి పోయింది. తరువాత మెల్లగా పెదవులు విప్పింది.

"ఓ.. కే. ప్రొఫెసర్!

మీ ఆఫర్ నాకు నచ్చింది. మిమ్మల్ని యిక్కడ నుండి తప్పిస్తాను."

"ఎలా? ఎప్పుడు?" ఆత్రంగా అడిగాడతడు.

"దానికి ఒకే ఒక మార్గం వుంది ప్రొఫెసర్."

"ఏమిటది?"

ఆమె ప్రొఫెసర్ వంక ఒక్కసారి సాలోచనగా చూసి, చెప్పడం ప్రారంభించింది.

"నేను ఎలాగూ వారి మనిషినే గాబట్టి, నేను బయటకు పోవడానికి అభ్యంతరపెట్టరు వారు.

నేను సుమద్రోగాంగ్ లోయలోని చైనా సైనికులను కాంటాక్టు చేసి మీరు బంధింపబడ్డ విషయం వారికి చెబుతాను. ఈ ఇంటి ట్రోపోగ్రాఫీ అంతా నాకు తెలుసు గాబట్టి, చైనా కమెండోల సాయంతో మిమ్మల్ని యిక్కడనుండి విడిపిస్తాను."

ఆమె మాటలకు అతడి ముఖం ఆనందంతో విప్పారింది.

"అయితే.... ఈ పని నేను చేయాలంటే మీరు నాకో విషయం చెప్పాలి."

'ఏమిటన్నట్లు' ఆమె వంక ఆశ్చర్యంగా చూశాడు.

"మీరొక పుస్తకం వ్రాస్తున్నారే.... 'ది జాగ్రఫీ ఆఫ్—నార్త్—ఈస్టరన్ ఇండియా' దానికి సంబంధించిన ఎవిడెన్షియల్ డాక్యుమెంట్స్ వున్న ఫైలును యెక్కడ దాచారో చెప్పాలి.

నేను బయటకు వెళ్ళి, ముందుగా ఆ ఫైలును చేజిక్కించుకున్న తరువాతే మీ విడుదలకు ప్రయత్నాలు మొదలు పెడతాను."

"అది... అది నీకెందుకు?"

ప్రొఫెసర్ వంక చూసి చిన్నగా నవ్వింది ఆమె.

"ప్రొఫెసర్! చైనీయులు మీకు యింత విలువ నివ్వడానికి కారణం ఆ బుక్.... అది లేనినాడు మీరు చిల్లిగవ్వకూడా వారికి కొరగారు.

అది మీ ట్రంప్ కార్డు

మిమ్మల్ని విడిపించాక, ఒక వేళ మీరు నన్ను మోసం చేస్తే నా గతేం కాను?

అందుకే, ఆ ఫైలును నా దగ్గరుంచుకుంటాను. నాకు రావాల్సిన డబ్బు ముట్టిన మరుక్షణం మీ కా ఫైలు అందచేయబడుతుంది. జస్టు ఎ సేఫ్టీ ప్రికాషన్."

కొన్ని క్షణాల క్రితం తనను కవ్వించి, తన కౌగిలిలో కరిగిపోయిన అమాయక యువతిలా కనిపించటం లేదు ఆమె. అతడి కళ్ళకు యిప్పుడొక అరితేరిన స్పైలా కనిపిస్తోంది ఆమె.

"నీవు నన్ను నమ్మనప్పుడు, నేను మాత్రం నిన్ను నమ్మి ఆ ఫైలు రహస్యాన్ని ఎందుకు చెప్పాలి?" అసహనంగా అడిగాడతడు.

ఆమె అతడి వంక కూల్ గా చూసింది. సన్నని దరహాసం ఒకటి ఆమె పెదవులపై మెరిసింది. 'ఓరి పిచ్చివాడా' అన్నట్లుంది ఆమె చూపు.

"మీరు నన్ను నమ్మాలి ప్రొఫెసర్!

ఎందుకంటే మీరు తప్పించుకోవడానికి నేను తప్ప మరో మార్గంలేదు కనుక. యూ షుడ్ బిలీవ్ మీ."

అతడు నిస్సహాయంగా నిలుచుండిపోయాడు.

'అతనికి తెలుసు ఆ రహస్యాన్ని చెప్పేస్తే తనకేమీ విలువ వుండదని. కాని, ఆమె అన్నట్లు తనకు మరో మార్గంలేదు.'

"నా బెడ్ రూమ్‌లో మంచం క్రింద, కార్పెట్‌ను తొలగించి చూస్తే అక్కడో చెక్క తలుపు వుంటుంది. అది తెరిస్తే అక్కడో షెల్ఫ్ వుంటుంది. దానిలో వుంది ఆ ఫైలు. ఇదే దాని తాళంచెవి."

జేబులో నుండి ఒక తాళంచెవిని ఆమెకు అందిస్తూ మెల్లగా అన్నాడతడు.

ఆమె ఆ 'కీ'ని అందుకుంది. దానిని రెండు పెదవులకు అనించుకొని ముద్దాడింది.

"థాంక్యూ ప్రొఫెసర్ వస్తాను" అంటూ రెండడుగులు ముందుకు వేసి, ఏదో గుర్తుకు వచ్చినట్లు టక్కున ఆగిపోయింది.

ఆమె చూపులు ఎదురుగానున్న డే అండ్ డేట్స్ క్యాలెండర్ పై నిలిచిపోయాయి.

"మై గాడ్! ఈ రోజు అమావాశ్యా?" అంటూ

గిరుక్కున ప్రొఫెసర్ వైపు తిరిగింది.

అమావాస్య అయితే ఏం జరిగేదీ అర్థంగాక ఆమె వైపు ఆశ్చర్యంగా చూస్తున్నాడతడు.

"సుమదొరాంగ్ లోయలోని చైనీయుల స్థావరం మీదకు ఈ రోజే సి బి.ఐ. దాడిచేయబోతూంది.

యిప్పుడెలా?

ఆ స్థావరం ఇండియన్ సి. బి. ఐ. వశమైతే మీ గురించి వారికి మెసేజ్ ఎలా అందించను?"

అతని వంక ఆందోళనగా చూస్తూ అంది ఆమె.

"డోంట్ ఫియర్ అపర్ణా! ఏ.బి.ఐ. ఆ స్థావరాన్ని స్వాధీనం చేసుకోలేదు" అన్నాడతడు ధీమాగా.

"ఏం?" అందామె అతడి వంక అర్థంకానట్లు చూస్తూ.

అతడు రెండడుగులు ముందుకు వేసి, ఆమెకు దగ్గరగా వచ్చాడు. లోగొంతుతో నెమ్మదిగా ఇలా అన్నాడు:

"ఆ స్థావరంలో ఒక సిగ్నలింగ్ టవర్ వుంది. దానిలోని ట్రాన్స్‌మిటర్ ద్వారా ప్రతి అరగంటకొకసారి తమ హెడ్ క్వార్టర్స్‌ను కంటాక్టు చేస్తారు అందులోని సైనికులు.

సి.బి.ఐ ఆ స్థావరంమీద ఎటాక్ చేసి ఆ టవర్‌ను నాశనంచేస్తే, ప్రతీ అరగంటకూ రావాల్సిన మెసేజ్ రాక చైనా అధికారులకు అనుమానం వస్తుంది.

అంతే! కేవలం అరగంటలో యుద్ధం ప్రారంభమవుతుంది, మెక్ మోహన్ సరిహద్దు రేఖను దాటి చైనా సైనిక దళాలు భారత భూభాగంలోనికి చొచ్చుకు వస్తాయి.

సరిహద్దు ప్రాంతంలో కేవలం నామమాత్రపు పెట్రోలింగ్ స్క్వాడ్స్‌ను మాత్రమే వుంచుతుంది భారత

ప్రభుత్వం. ఆ కొద్దిమంది సైనికులూ వెల్లువలా వచ్చిపడే చైనా సైనిక పటాలాలను ఆపలేరు."

"ప్రతి అరగంటకూ వారు హెడ్ క్వార్టర్స్‌కు పంపే ఆ కోడ్ మెసేజ్ యేమిటి ప్రొఫెసర్?" ఏదో యథాలాపంగా అన్నట్లు అడిగిందామె.

"ఆపరేషన్ క్రాస్ ఎమ్.ఎమ్.

అక్యుపేషన్ ఎ.పి.ఎస్.వి."

అని టక్కున అనేసి, గభాలున నాలిక కర్చుకున్నాడతడు. రహస్యంగా వుంచాల్సిన ఆ కోడ్ మెసేజ్‌ను ఆత్రంలో నోరు జారినందుకు తనను తానే తిట్టుకున్నాడతడు.

చిద్విలాసంగా నవ్వుతూ ఆమె తలుపు దగ్గరకు నడిచింది. మంత్రం వేసినట్లు మూసిన తలుపులు తెరుచుకున్నాయి. ఆమె బయటకు అడుగు పెట్టింది.

సరిగ్గా రెండు నిమిషాల తరువాత, ప్రక్క గదిలోని వైర్‌లెస్ సెట్ ద్వారా సుముదోగోంగ్ లోయలోనికి ఆమె ఒక మెసేజ్‌ను పంపించడం ప్రారంభించింది.

9

వద్దికెట్ల తోపులో ఆవాల బస్తాల దగ్గర ఉండాల్సిన గోండ్ వృద్ధుడు జాతరలోనికి అడుగు పెట్టడం చూస్తూనే సంతాల్ యువకుడు బిగూ కళ్ళు విచిత్రంగా మెరిశాయి.

బిగూ లేచి నిలబడ్డాడు.

జాతర జోరుగా సాగుతోంది.

సురాపానంతో మత్తెక్కి, ఒళ్ళు తెలియని స్థితిలో చిందులు వేస్తున్నారు ఆ గిరిజనులు.

బిగూతో పాటు, కొందరు గిరిజన యువతీ యువకులు

నెమ్మదిగా జాతరనుండి బయటపడి, మద్ది చెట్ల తోపు లోనికి జారుకోవడం అక్కడివారు యెవరూ గ్రహించ లేదు. ఒక వేళ చూసినా పట్టించుకునే స్థితిలో లేరు వారు.

అంతా తోపులోనికి చేరుకున్నాక "మెసేజ్ వచ్చింది. మనం ప్రొసీడ్ కావచ్చు" అన్నాడు గోండ్ వృద్ధుడు.

"మరి కోడ్?" ఆత్రంగా అడిగాడు బిగూ.

"ఆపరేషన్ క్రాస్ ఎమ్.ఎమ్.

ఆక్యుపేషన్ ఎ.పి.ఎస్.వి." అన్నాడు లోగొంతుతో ఆ వృద్ధుడు.

'ఎమ్.ఎమ్. అంటే మెక్ మోహన్ లైన్. మరి.... ఎ.పి.ఎస్.వి. అంటే...." ఒక్కక్షణం కన్నులు మూసు కొని ఆలోచించాడు బిగూ.

"అరుణాచల్ ప్రదేశ్ సుబాన్‌సిరోంగ్ వారీ దట్టీజ్ ఎ.పి.ఎస్.వి." అప్రయత్నంగా అన్నాడతడు.

చుట్టూ వున్న యువతీ, యువకుల వంక సాభి ప్రాయంగా చూశాడతడు. వారికి ప్రత్యేకంగా మాటలతో చెప్పే పని లేకపోయింది. ముందుగానే ఒక పథకం వేసుకొన్నట్లు వారు రెండు జట్లుగా విడిపోయారు.

ఆ తోపులో పొదల క్రింద దాయబడ్డ మట్టి కుండలను వెతికేశారు యువతులు. పులియబెట్టిన యాక్ పశువుల పాలూ, ఇప్పసారా, జీలుగు కల్లూ వాటి నిండుగా వున్నాయి.

గోండ్ వృద్ధుడు ముందుకు నడుస్తూ దారిని చూపు తుంటే, అతడి వెనుక ఆ యువతులూ, వారి వెనుక మరి కొందరు యువకులూ ఆ కుండలను పట్టుకొని నడుస్తు

న్నారు.

మరి కొందరు యువకులను తీసుకొని టిగూ చెట్ల మాటున అదృశ్యమయ్యాడు.

అయితే ఆ రెండు బ్యాచ్‌ల గమ్యమూ ఒక్కటే. అది చైనా సైనికుల స్థావరం!

సరిగ్గా ముప్పయి నిమిషాల ప్రయాణం తరువాత వారు స్థావరాన్ని చేరుకున్నారు.

గేటు దగ్గర తమను అడ్డగించిన సైనికులతో.... "దేవర ప్రసాదం దొరా. మీకోసమే తెచ్చాం. ఈ లోయలోని అందరికీ ప్రసాదం పంచడం మా ఆచారం!" అన్నాడు గోండ్ వృద్ధుడు.

వెంటనే ఆ విషయం బారక్స్‌లో పడుకున్న అధికారికి తెలియజేయబడింది. అతడు ఆవులిస్తూ బయటకు వచ్చాడు. అతడితో పాటు మరికొందరు సైనికులు కూడా.

ఎదురుగా అందమయిన గిరిజన యువతులను చూడగానే వారి నిద్రమత్తు ఎగిరిపోయింది.

మోకాళ్ళు దాటని మొలబట్టలోనుండి నున్నగా, బలంగా నిగనిగలాడుతున్న తొడలూ బిగుతైన కంచుకంలోనుండి ఉబికివచ్చి, ఆపైన వేసిన కాబోలు గుల్ల పేర్ల మాటున దాక్కోవాలని విశ్వయత్నం చేస్తున్న గుండెల ఎత్తులూ.

ఆ పడుచుల అందాలు వారికి నోరూరించాయి.

ఆ స్థితిలో కూడా ఆ అధికారి ఒక్క క్షణం ఆలోచించాడు.

'వారిచ్చిన ప్రసాదం తీసుకోకపోతే వారి మత విశ్వాసాల పై దెబ్బతీసినట్లవుతుంది. అది గిరిజనులకు సహించరాని విషయం.

ఈ చిన్న విషయంకోసం వారిని ఎందుకు హర్ట్ చేయాలి? ఆ ప్రసాదం స్వీకరిస్తే సరి" అనుకున్నాడు ఆ అధికారి.

ఆ యువతులు కడవలు క్రిందకు దించారు. మట్టి పిడతలలో ఆ మదిగను పోసి ఆ సైనికులకు అందించసాగారు. బారెక్స్‌లలో నిద్రపోతున్న సైనికులంతా బయటకు వచ్చారు.

"అదీ వారి ఆచారమేమో" అనుకున్నాడు ఆ అధికారి, ఓ పిడతలోని ఇప్పసారా రుచిచూస్తూ.

అందమైన మగువలు, చిరునవ్వులు చిందిస్తూ ప్రక్కన నిలుచుని మదిరను అందిస్తుంటే.... కాదనే మగాడెవరు?

వారు అనుమానాలను, ఆలోచనలను ప్రక్కన పెట్టేసి చిత్తుగా త్రాగారు.

అయితే ఆ కడవలోని మదిరలో మత్తుమందు కలప బడిందని, అది త్రాగిన కొద్ది నిమిషాలలో తామంతా తెలివితప్పి పడిపోతామనీ ఆ చైనా సైనికులకు తెలియదు.

మత్తుగా తూగుతున్న ఆ సైనికుల వంక చూస్తూ చిన్నగా నవ్వుకున్నాడు గోండ్ వృద్ధుడు.

అదే సమయంలో....

ఆ స్థావరానికి మరో మూల, సిగ్నలింగ్ టవర్ వెనుక నున్న పొదల మాటున పొంచి వున్నారు మరి కొందరు యువకులు. వారిని లీడ్ చేస్తున్న బిగూ మెల్లగా లేచి నిలబడ్డాడు.

అతడు రెండడుగులు ముందుకు వేశాడు. అదే క్షణంలో టవర్ దగ్గరున్న గార్డ్ బిగూను చూశాడు. రైఫిల్‌ను బిగూ గుండెలకు గురిపెట్టాడు.

10

ఆ గది తలుపులు తెరచుకున్నాయి.

లోపల ఉత్కంఠతో యెదురుచూస్తున్న ప్రొఫెసర్ ముఖంలో ఉలిక్కిపడి చూశాడు.

గదిలోనికి ఇద్దరు వ్యక్తులు ప్రవేశించారు.

వారు: అతడు యెదురుచూస్తున్న అపర్ణా సేన్ గాని, చైనా కమెండోలుగాని కారు. అంతకుముందు అతనెన్నడూ చూడని అపరిచిత వ్యక్తులు. వారు నీలిరంగు సూట్లను ధరించారు.

"ఎవరు మీరు?" అన్నాడతడు వారి వంక అసహనంగా చూస్తూ.

వారు కోటు జేబులోనుండి తమ ఐడెంటిటీ కార్డులను తీసి అతడికి చూపించారు. వాటిని చూసిన అతని ముఖం నల్లగా మారిపోయింది.

వారు....సి.బి.ఐ ఆఫీసర్లు.

"ప్రొఫెసర్! మీకు స్వేచ్ఛ కావాలా?" సంభాషణను ప్రారంభిస్తూ అడిగాడొక వ్యక్తి.

ఆ మాటలలో అపహాస్యం లేదు. ఎగతాళి లేదు. వారి వంక నిర్లిప్తంగా చూశాడతడు.

"నిజం ప్రొఫెసర్! మీకు స్వేచ్ఛ యివ్వబడుతుంది. యూ విల్ బీ ఫ్రీ. అయితే మీరు కొన్ని నిబంధనలకు అంగీకరించాల్సి ఉంటుంది."

"ఏమిటా నిబంధనలు?"

"దట్స్ గుడ్! నౌ యూ ఆర్ ఆన్ ద ట్రాక్. ఆ నిబంధనలు చెప్పేముందు మీకు వాస్తవ పరిస్థితిని వివరిస్తాను ప్లీజ్ ఫాలో మీ కేర్ ఫుల్లీ.

మీకు తెలుసుగా....సుమదోరోంగ్ లోయలోని

చైనా సైనిక స్థావరంపై సి.బి.ఐ. ఎటాక్ చేయబోతుంది. బహుశా ఈ క్షణానికి ఆ ఎటాక్ ప్రారంభం అయివుంటుంది.

ఇక, చైనా సరిహద్దులలో మన సైనిక దళాలు అప్రమత్తం చేయబడ్డాయి. అయితే మీరు ఊహించినట్లుగా యిప్పుడు అక్కడున్నవి కేవలం పెట్రోలింగ్ స్క్వాడ్స్ కావు.

వైజయంతి టాంకులు ఏంటీ ఎయిర్ క్రాఫ్ట్ గన్స్, రాడార్ కేంద్రాలుగల సైనిక స్థావరాలు యేర్పాటు చేయబడ్డాయి.

చైనా దాడి ప్రారంభించిన మరుక్షణం నిప్పులవర్షం కురిపించడానికి మిగ్, మిరేజ్, జాగ్వర్ విమానాలు సిద్ధం చేయబడ్డాయి.

ఇదంతా మీకెందుకు చెబుతున్నామంటే, చైనా సైనికులు వచ్చి, మిమ్మల్ని విడిపిస్తారనే ఆశ మీలో యేమైనా వుంటే అది సాధ్యంకాదని తెలియచేయడానికి.

ఇక .... మీ సెక్రటరీ అపర్ణాసేన్ మా మనిషి. మిమ్మల్ని నమ్మించి మీ దగ్గరనుండి రహస్యాలను గ్రహించడానికి మేమాడించిన నాటకంలో అద్భుతంగా తన పాత్రను పోషించింది.

మీ బెడ్ రూమ్‌లోని రహస్యపుటరలో దాచిన ఎవిడెన్షియల్ డాక్యుమెంట్సన్నీ యిప్పుడు మా చేతిలో వున్నాయి. అవి లేనినాడు మీ పుస్తకానికి బేస్ లేదు.

ఇప్పుడు మీరా పుస్తకాన్ని పూర్తిచేసి, పబ్లిష్ చేసినా, ఏ ఆధారాలతో మీరీ తప్పుడు వ్రాతలన్నీ వ్రాసారని యెవరయినా మీమీద కేసు పెడితే—ఆఫ్ కోర్స్ తెర వెనుక నుండి మేమే ఆ కేసును పెట్టిస్తాం'

అప్పుడు మీరు నోరు వెళ్ళబెట్టాలి.

దేశ సమగ్రతకు భంగం కల్గించే వ్రాతలు వ్రాసినందుకు (అదీ యే ఆధారాలూ లేకుండా—) జైలు శిక్షను అనుభవించాలి.

ఒకవేళ, వీటన్నిటికీ తెగించి, మీరు మొండిగా ప్రవర్తిస్తే, ఈ ఫోటోలు అన్ని పత్రికలలోనూ ప్రచురింపబడతాయి. మీరు పనిచేసే యూనివర్సిటీ గోడలపై, మీరు నివసించే యింటి పరిసరాలలో ఈ ఫోటోలు వాల్ పోస్టర్లై మీ బ్రతుకును బజారుకీడుస్తాయి.

ఒక్కసారి ఈ ఫోటోలను చూడండి."

వణుకుతున్న చేతులతో ఆ ఫోటోలను అందుకున్నాడు ప్రొఫెసర్ మహంతో.

అపర్ణ బాత్‌రూమ్‌లో స్నానం చేస్తుండగా దొంగతనంగా చూస్తూ పీపింగ్ టామ్ ఫోజులో ఒకటి.

అపర్ణా, అతడు నగ్నంగా రతికేళిలో వుండగా వివిధ కోణాల్లోంచి తీయబడ్డ ఫోటోలు కొన్ని.

వాటిని చూస్తుంటే అతడి గొంతులో తడి ఆరిపోయింది.

"ఇవి గాక మీ శృంగారమంతా వీడియో చిత్రంగా కూడా తీయబడింది. చూస్తారా ప్రొఫెసర్!"

"వద్దు!" అన్నాడతడు కంగారుగా.

'సంఘంలో పరువూ, మర్యాదగల ప్రొఫెసర్‌గా బ్రతికిన తను ఈ ఫోటోలతో పూర్తిగా అపహాస్యం పాలవుతాడు.

ఇలాంటి బజారు మనిషి వ్రాసిన పుస్తకానికి విలువేమిటని లోకం కోడై కూస్తుంది. కనీసం సి.బి.ఐ అలా కూసేలా చేస్తుంది.

దేశం వదలి పోవడానికి తనకు యెలాగూ అనుమతి లభించదు. అయితే జైలు, లేకుంటే ఈ అవమాన జీవితం' అతడు తన భవిష్యత్‌ను సమీక్షించుకుంటు న్నాడు.

"నేను.... నేను....ఏం చేయాలి?" అన్నాడతడు హీన స్వరంతో.

ఆ ఆఫీసర్లిద్దరూ చిన్నగా నవ్వారు.

'అతడిని చక్రబంధంలో ఇరికించి, ఇదీ నీ పరిస్థితి అని భయపెడితే. అతడు లొంగక తప్పదు. ఇప్పుడు యే నిబంధనలు చెప్పినా అతడు చచ్చినట్లు ఒప్పుకుంటాడు. అతన్ని ఆ స్థితికి రప్పించడమే సి.బి.ఐ. ప్రత్యేకత.'

"ప్రొఫెసర్! మీరా పుస్తకాన్ని పూర్తి చేసి పబ్లిష్ చేయాలి. అయితే అందులో ఇండో-చైనా ఈశాన్య సరిహద్దుల గురించి ఏం వ్రాయాలో మేం చెబుతాం. అది మీరు ఆ పుస్తకంలో యధాతథంగా వ్రాస్తు న్నారు.

యిక మీరు అస్సాం నుండి భోపాల్ యూనివర్సిటీకి ట్రాన్స్‌ఫర్ చేయబడతారు. అయితే అనుక్షణం మీ కదలికలను గమనిస్తూనే వుంటాం. బీ కేర్ ఫుల్.

అయితే యింకొక్క మాట!

మీ బుక్ పబ్లిష్ అయి, ఐక్యరాజ్య సమితిలో ఈ ఈశాన్య సరిహద్దుల గురించి తీవ్రంగా చర్చించ బడేంతవరకూ....అంటే సుమారు సంవత్సరం పట్టచ్చు. అంతవరకూ ....

మీరు అండమాన్ జైలులోని మన ఖైదీల జీవితాలను అధ్యయనం చేయడానికి అండమాన్స్ పంపించబడతారు. తప్పించుకు పోదామని ప్రయత్నిస్తే....ప్రాణానికే

మోసం వస్తుంది ప్రొఫెసర్!"

వారి మాటలను వింటూ అతడు నిర్వీర్యుడై పోయాడు శక్తిలేనట్లు నీరసంగా బెడ్ పై వ్రాలిపోయాడు.

అతనికి స్పష్టంగా తెలుస్తుంది ఒక్కటే. 'ఇప్పుడు తన బ్రతుకు తన చేతిలో లేదు. సి.బి.ఐ. దయాదాక్షిణ్యాలమీద వుంది. దేశద్రోహానికి ఇదే తగిన శిక్ష!'

తమ పని పూర్తయిందన్నట్లు ఆ ఆఫీసర్స్ ఇద్దరూ గది బయటకు నడిచారు.

11

బిగూ గుండెలకు రైఫిల్‌ను సూటిగా గురిపెట్టి, ఆ గార్డు ఒక్కొక్క అడుగే ముందుకు వేస్తున్నాడు.

రెండు చేతులనూ పైకెత్తి నిశ్చేష్టుడై నిలబడి పోయాడు బిగూ. అతనికి ఏం చేయాలో తోచడంలేదు.

'తన ప్రాణాలను ఎలా రక్షించుకోవడమా' అని ఆలోచించటంలేదు అతడు. అది పెద్ద సమస్యకాదని అతనికి తెలుసు అతడు కనుసైగ చేస్తే చాలు. పొదలలో దాక్కున్న అతడి అనుచరులు ఆ గార్డును అంతం చేస్తారు.

కాని ఈ మధ్యలో ఆ గార్డు తుపాకీని పేల్చాడంటే, ఆ గుండు తన గుండెకు తగలకపోయినా, ఆ తుపాకీ శబ్దం విని టవర్‌లోని గార్డ్సు ఎలర్ట్ అవుతారు. ఎవరో శత్రువులు తమను ముట్టడించారని గ్రహిస్తారు. వెంటనే ఆ మెసేజ్‌ను హెడ్‌క్వార్టర్స్‌కు పాస్ చేస్తారు.

ఏ మెసేజ్ పాస్ కాకూడదని తాము యింత రహస్యంగా, యిన్ని కష్టాలకోర్చి, యింత పకడ్బందీగా ప్లాన్ చేశాకో ఆ శ్రమ అంతా వృధా అవుతుంది.

అదీ అతడి ఆలోచన.

ఆ గార్డు నాలుగడుగుల దూరంలోనికి వచ్చేశాడు. ఇక ఆలోచించడానికి కూడా అతడికి వ్యవధి లేదు. ఏదో ఒకటి చేయాలి. అతడి మెదడు తీవ్రంగా పని చేస్తూంది.

గార్డు కుడిచేతి చూపుడు వ్రేలు ట్రిగ్గర్ మీద బిగుసుకుంటుంది. క్లిక్ మని సేఫ్టీ కాచ్ తెరచుకున్న ధ్వని.

అప్పుడు గుర్తుకు వచ్చింది అతడికి ఆ కోడ్. చీకటిలో బాణంలా దానిని విసిరాడతడు.

“ఆపరేషన్ క్రాస్ ఎమ్.ఎమ్.

ఆక్యుపేషన్ ఎ.పి ఎస్.వి.”

ట్రిగ్గర్ నొక్కబోతున్న గార్డు ఆ మాటలకు ఉలిక్కిపడ్డాడు. అతని వంక ఆశ్చర్యంగా చూశాడు.

ఎదురుగా ఆటవికుని వేషంలో వున్న మనిషి. స్వచ్ఛమైన ఇంగ్లీషులో తమ సీక్రెట్ కోడ్ ను చెబుతున్నాడు. అతడి చిన్న కళ్ళు అనుమానంతో చికిలించడంతో మరింత చిన్నవయ్యాయి.

“హూ ఆర్ యూ?” అన్నాడా గార్డు.

“ప్రొఫెసర్ మహంతో పంపగా వచ్చాను” అన్నాడు బిగూ ధైర్యంగా మూడడుగులు ముందుకు వేసి.

మహంతో పేరు చెప్పగానే ఆ గార్డు ముఖం వికసించింది. రైఫిల్ ను క్రిందకు దించి ఆదరంగా చేయి చాపాడు.

అయితే అతను ఊహించినట్లుగా బిగూ అతడితో కరచాలనం చేయలేదు. అరచేతిని కత్తిలా బిగించి ఆ గార్డు మెడమీద కొట్టాడతడు.

క్షణంలో పదో వంతు కాలంలో అతని చేయి పైకి లేవడం ఆ గార్డు మెడమీద పడటం జరిగిపోయింది. కేవలం కరాటేలో బ్లాక్ బెల్టు వున్నవారు మాత్రమే

చేయగల షీట్ అది.

స్పృహతప్పి నేల వ్రాలిపోయిన గార్డు గన్నును తీసి తాను ధరించాడు. చేతిలో రైఫిల్ ను ధరించి మెల్లగా సిగ్నలింగ్ టవర్ ను ఎక్కడం ప్రారంభించాడు.

అతడు మొదటి అంతస్తు చేరుకుని, చేసైగ చేయగానే ఉల్లా ప్రాకుతూ పైకి రొమ్మక్కారు అతడి అనుచరులు.

రెండవ అంతస్తువరకు వారి కెవరూ ఎదురుపడలేదు.

రెండవ అంతస్తు తలుపులు దగ్గరగా చేరవేసి వున్నాయి. కీ హోల్ నుండి లోపలకు చూశాడు అతడు.

12

ఎదురుగా వైర్ లెస్ సెట్ ముందు ఇద్దరు వ్యక్తులు కూర్చుని వున్నారు. వారికి కొంతదూరంలో నలుగురు గార్డ్సు నిలబడి వున్నారు. ఏవో కబుర్లు చెప్పుకుంటున్నారు వారు.

అదృష్టం! ఆ సమయానికి వైర్ లెస్ సెట్ ఆఫ్ చేసి వుంది. అతడు రైఫిల్ ను గోడకు ఆన్చి పెట్టాడు. నడుముకు దోపుకున్న పిస్టల్ లాంటి పరికరాన్ని పైకితీశాడు.

అతని అనుచరుల చేతులలో కూడా అలాంటి ఆయుధాలు సిద్ధంగా వున్నాయి.

బిగూ వెనుతిరిగి తన అనుచరులను లెక్కించాడు.

మొత్తం పదకొండుమంది. తనతో కలిసి పన్నెండు. లోపల వున్నవారు ఆరుగురు. అంటే, ఒక్కొక్కడినీ తాము ఇద్దరు ఎటాక్ చేయవచ్చు.

అతడు తన అనుచరులకు ఏం చేయాలో సైగలతో చెప్పాడు. వారు రెండు జట్లుగా విడిపోయారు.

రెడీ....వన్....టూ....త్రీ....అంటూ లెక్కించాడు

అతడు. అంతే! భళ్లున తలుపులు తెరచుకొని మొదటి జట్టు ఆరుగురూ లోనికి ప్రవేశించారు.

తలుపులు శబ్దం కావడం, వారు లోనికి గెంతటం ఒకేసారి జరిగిపోయాయి. గదిలోని వారు ఉలిక్కిపడి వారివంక చూశారు. ఎదురుగా పిస్టల్స్ పట్టుకొని ఆరుగురు అపరిచిత వ్యక్తులు నిలబడి వున్నారు.

తలుపులు బార్లా తెరవబడటంతో గదిలోని వ్యక్తులు యొక్కడెక్కడున్నదీ గది బయటనున్న రెండవ జట్టు లోని వ్యక్తులకు స్పష్టంగా కన్పిస్తుంది.

అందుకోసమే వారు రెండు జట్లుగా విడిపోయింది. మూసివున్న తలుపుల లోపలనున్న శత్రువుల పొజిషన్ ను అంచనా వేయలేం కదా. దురదృష్టవశాత్తూ తమలో ఎవ్వరి గురితప్పినా, ఏ ఒక్క చైనా సైనికుడు వైర్ లెస్ సెట్ ను ఆన్ చేసినా....తమ ప్లాన్ అంతా వృధా అవుతుంది.

రెండవ బ్యాచ్ ఒక్క గెంతులో గదిలోనికి ప్రవేశించి, మాటిగా చైనీయులకు తమ చేతులలోని ఆయుధాలను గురిపెట్టారు.

ట్రిగ్గర్ నొక్కినంత నే సన్నని గుండుసూదుల్లాటివి 'ఝుంకారం చేస్తూ ఆ పిస్టల్స్ నుండి వెలువడి చైనీయుల గొంతులను తాకాయి.

ఎ పెర్ ఫెక్ట్ టార్గెటెడ్ షూటింగ్!

అవి మామూలు గుండుసూదులు కావు. పొటాషియమ్ సైనేడ్ పూయబడ్డ నీడిల్స్.

అవి తాకిన మరుక్షణం వారి పచ్చని శరీరాలు నల్లగా మాడిపోయాయి. వారి గొంతులనుండి బాధాకరమైన

శేక కూడా వినిపించలేదు. మొదలు నరికిన చెట్లలా వారు నేలమీదకు విరుచుకు పడిపోయారు.

ఆ దీక్షణంలో ప్రాణం పోసుకున్నట్లు ఆ గదిలోని వైర్‌లెస్ సెట్ బీప్....బీప్ మంటూ పలుకసాగింది. వెంటనే బిగూ రిసీవర్‌ను అందుకొని తలకు తగిలించు కున్నాడు.

"ఆపరేషన్ క్రాస్ ఎమ్.ఎమ్."

అని వినిపించింది అతడికి. వెంటనే తడబడకుండా "అక్సెప్షన్ ఎ. పి. ఎస్. వి." అన్నాడు అతడు చైనీయుల గొంతును, ఉచ్చారణను అనుకరిస్తూ.

"ఈజ్ ఎవ్రీథింగ్ ఒకే!"

"య్యాస్ .... సర్ !"

"ఎని.... మోర్ ?"

"నో స్పెషన్ మెసేజ్ సర్. నార్మల్ సిట్యుయేషన్ ఓన్ లీ."

అంతటితో ఆ సంభాషణ ఆగిపోయింది. అతడు తృప్తిగా నిట్టూర్చి రిసీవర్‌ను పెట్టేశాడు.

ఒక అనుచరుడ్ని పిలిచి, ఆ వైర్‌లెస్ సెట్ దగ్గర వుంచాడు. ప్రతి అరగంటకూ హెడ్ క్వార్టర్స్‌కు రిపోర్ట్ చేయడమే అతడి పని.

కేవలం తెల్లవారు ఝామువరకూ ఆ పని చేసే చాలు. అంతవరకూ చైనా అధికారులకు ఆ మెసేజ్ అందకూడదు. అంతే!

బిగూ అనుచరులతో మూడవ అంతస్తును చేరుకున్నాడు. అది సిగ్నలింగ్ స్టేషన్. అందులో కేవలం ఇద్దరు మాత్రమే వున్నారు.

తలుపులు త్రోసుకుంటూ నిర్భయంగా వస్తున్న బిగూ

వంక వారు ఆశ్చర్యంగా చూశారు. వారు రైఫిల్స్‌ను అందుకునేలోగానే సైనేడ్ నీడిల్స్ వారి గొంతులలో నుండి దూసుకుపోయాయి.

బిగూ సిగ్నలింగ్ టవర్ మీదనున్న సెర్చ్‌లైట్‌ను మూడుసార్లు వెలిగించి, ఆర్పాడు.

దాని అర్థం ఆ టవర్ వారి అధీనంలోనికి వచ్చిందన్నమాట.

సైనిక స్థావరంలోనున్న గోండ్ వృద్ధుడు ఆ సిగ్నల్‌ను చూసి తృప్తిగా తలాడించాడు. అప్పటికే వారు ఇచ్చిన మదిరను త్రాగి తెలివితప్పి పడిపోయారు ఆ స్థావరంలోని సైనికులు.

వారినందరినీ కాళ్ళూ చేతులూ బంధించి వారి ట్రక్‌ల లోకి వేశారు. వారి గుడారాలను, కంచెను పీకేసి ఆ సామానంతా ట్రక్‌లలో లోడ్ చేశారు.

ఆ తరువాత ఆ ట్రక్కులు నెమ్మదిగా షిల్లాంగ్ వైపు కదిలాయి. అక్కడినుండి సైనికులు మిలటరీ జైలుకు పంపబడతారు.

తెల్లవారుఝాము నాలుగు గంటలవేళ, ఫైర్‌లెస్ పెట్ దగ్గర వుంచిన బిగూ అనుచరుడుకూడా ఆ టవర్ నుండి బయటకు నడిచాడు.

సుమారు రెండు ఫర్లాంగుల దూరం వెళ్ళాక తన చేతిలోని చిన్న కాల్క్యులేటర్ లాంటి దాన్ని నొక్కాడు.

అంతే! భూనభోంతరాళాలు బ్రద్దలయ్యేలా శబ్దం చేస్తూ అతడు పెట్టిన మినీ ఆటామిక్ బాంబు ప్రేలింది. సిగ్నలింగ్ టవర్, జనరేటర్ షెడ్, హెలీపాడ్.... అక్కడేమీ మిగలలేదు. కేవలం పెద్ద గొయ్యి మాత్రం మిగిలింది.

అక్కడ ఒక సైనిక స్థావరం వుండేదని ఎవరయినా చెప్పినా నమ్మలేం మనం!

ఆ శబ్దానికి తృళ్ళిపడి, పరుగెత్తుకుంటూ వచ్చారు జాతరలోని ఆటవికులు.

వారి కళ్ళ ఎదురుగా పెద్ద గొయ్యి మాత్రం కన్పిస్తూంది. ఇన్నాళ్ళూ వారిని పీడించిన నాగరికులుగాని వారి టెంట్ గాని....ఏవీ కన్పించలేదు.

గూడెం నాయకుడికి బిగూ మాటలు గుర్తుకు వచ్చాయి.

'వారు చీకటిలో, కారు ఎనుమును ఎక్కి కాల యముడిలా వస్తాడు టాండ్ బారో. శత్రువులను శిక్షించి, ఆశ్రితులను రక్షిస్తాడు.'

ఇదంతా టాండ్ బారో చలవే అనుకున్నాడతడు. భక్తితో శిరసు వంచి టాండ్ బారోకు నమస్కరించాడు.

అలా....ఆ గిరిజనులు నమ్మడమే సి.బి.ఐ.కి కావాల్సింది. అందుకే వారు అంత పటిష్టమైన ప్లాన్ వేశారు.

బిగూ ఉరఫ్ సి. బి. ఐ. ఏజెంట్ కాంతకుమార్ తృప్తిగా తన అనుచరుడితో అస్సాంవైపు సాగిపోయాడు చివరి ట్రక్కులో.

—: అయిపోయింది :—